సంగీత సామ్రాజ్ఞి

ప్రజాశక్తి

ఆదివారం అనుబంధం

సెప్టెంబర్ 13, 2015



NAVEEN PRASAD
VISAKHAPATNAM
Cell : 9849070838

ప్రశ్నను చంపగలరా ?

ఎవరు ఔనన్నా కాదన్నా బాలీవుడ్ నెం.1 తానే అనుకుంటాడు షారుక్, అనుకోవడమే కాదు అలాగే ప్రవర్తిస్తాడు. తన మాటలతో ఆకట్టుకునే షారుక్ అవార్డ్ ఫంక్షన్లప్పుడు వ్యాఖ్యాత అవతారమెత్తి గిలిగింతలు పెట్టిస్తాడు. వివాదాస్పద కామెంట్లను అంతే కటువుగా తిప్పికొట్టే షారుక్ ఇంటర్వ్యూల్లోను ఉత్సాహంగా పాల్గొంటాడు. జవాబులు యారగెంట్‌గా, ఫన్నీగా, డీప్‌గా ఉంటాయి. రానున్న దిల్‌వాలే, రాయీస్, ఫ్యాన్, ఫెయిల్-2 సినిమాల ప్రమోషన్లలో భాగంగా ఏ అవకాశాన్ని వదలకుండా మాట్లాడేస్తున్నాడు. వివిధ సందర్భాల్లో రకరకాల ప్రశ్నలకు తనదైన శైలిలో బాలీవుడ్ బాద్‌షా ఇచ్చిన సమాధానాలు కొన్ని.

నేనే నెం.1



విభిన్న కథలను, మంచి చిత్రాలను ఎప్పుడు చేస్తారు ?

భిన్న ప్రశ్నలను, మంచి ప్రశ్నలను ఎప్పుడు అడుగుతారు ?

మీరు ఇంత అందంగానే నిద్రలేస్తారా ?

లేదు. ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుని లేస్తా.

ప్రపంచంపై మీ కామెంట్ ?

నా ప్రపంచమంతా నాతోనే డామినేట్ అయి ఉంటుంది. మిగతా వారి రేసులో నేను పడను. నా ట్రాక్ వేరు.

చేసిందే మళ్లీ ఎందుకు చేస్తారు ?

ఆ రిపిటీషనే హిస్టరీ అయ్యింది.

అపజయాలు ఎదురైతే మీకేం అవుతుంది?

నాకైతే ఏం తెలీదు. వేరే వాళ్లను అడిగి తెలుసుకోండి.

హాలీవుడ్‌లో ఎపుడు ?

అక్కడ సేవ చేయడం కన్నా, బాలీవుడ్‌ను పాలించడమే ఇష్టం.

గౌరీ (భార్య)కి మీకు పోలికలు ?

ఒకటి మాత్రం కచ్చితంగా ఉంది. తను నన్ను ఇష్టపడుతుంది. నన్ను నేను ఇష్టపడతాను.

వంట వచ్చా ?

నీళ్లను బాగా మరిగించగలడం నాకన్నా బాగా ఎవరికీ రాదేమో.

ఈ దుస్తుల్లో మీరు చాలా బావున్నారు

లేదు. నేను వేసుకోవడం వల్లే అవి చాలా బాగున్నాయి.

పిల్లలు ఎవరిలా ఉంటారు ?

వాళ్లమ్మ గౌరీలా కనిపిస్తారు. థ్యాంక్ గాడ్! బ్రెయిన్ మాత్రం నాదొచ్చింది.

(ఇలాంటివే మరి కొన్ని జవాబులు)

- నేను చాలా సిగ్గరి. ఓ బ్రిటిష్ ఎయిర్ హోస్టెస్ మాట అర్థం కాక, మళ్లీ అడగలేక ప్రయాణం మొత్తం ఆకలితో చచ్చాను.
- నన్ను విస్మరించిన అవార్డులన్నీ లూజర్సే.
- ఈ యుద్ధం (ఇరాక్) రెండు దేశాల మధ్య కాదు. ఇద్దరు మూర్ఖుల మధ్య. (బుష్, సద్దాం)
- ఒకప్పుడు నా మాట తీరును కామెంట్ చేసేవారు. ఇప్పుడు అంత వేగంగా ఎలా మాట్లాడాలో నేర్పమంటూ నేటి హీరోలు అడుగుతున్నారు.
- భారత్‌లో సినిమాపిచ్చి తోముకోవడం లాంటిది. అది లేకుండా రోజు మొదలవదు. ముగియదు.
- 'రాజ్' పాత్రను (దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే) 85 సార్లు చేసినా ప్రతిసారి కొత్త 'రాజ్'ను చూపించగలను.
- లక్ష్యాన్ని సాధించడం కంటే దాన్ని చేరుకునే ప్రయాణమే నాకు చాలా విలువైనది.
- చిన్న చిన్న విషయాలే నాకు ఆ రోజు జరిగిన గొప్ప విషయాలు. చెట్టు ఎక్కే ఉడత. వీధుల్లో నడుస్తున్న బాటసారుల్ని చూస్తూ జీవితాన్ని ఆస్వాదిస్తాను.
- నిద్రలో తప్ప మిగతా సమయమంతా నటిస్తూనే ఉంటాను. స్నానం కూడా అలానే చేస్తాను.
- నా నటన మెరుగు పరుచుకోవడం కోసం మీడియాను వాడుకుంటాను. మీతో మాట్లాడేపుడు పక్కా ప్రొఫెషనల్ నటుడు బయటకు వస్తాడు.
- చూడండి. నేను చెప్పేవి అబద్ధాలే. అవే అబద్ధాలు మీరూ చెబుతారు. ఇదంతా జనాన్ని ఎంటర్‌టైన్ చేయడం కోసం చేసేవే. అది పక్కాగా జరుగుతుంటే నిజాలెవరికి కావాలి.
- నాతో కాసేపు మాట్లాడి నాలోని లోతైన వ్యక్తిని తెలుసుకున్నారని అనుకుంటే పొరపాటే. అలా ఆలోచించడం పిచ్చిపని. రెండు గంటల్లో ఓ మనిషి తెలుస్తాడా!
- మీరు నన్ను ఎలా చూడాలని నేను అనుకుంటానో, అదే చెబుతాను, చేస్తాను, కనిపిస్తాను.

ఇవి ....షారుక్ గడుసు జవాబులు. మీరు కూడా ఈ కొన్ని సమాధానాలతో కింగ్ ఖాన్‌ను అర్థం చేసుకున్నారనుకుంటే పొరపాటే మరి. ●

స్నేహ ప్రజాశక్తి
snehaweekly.praja@gmail.com

గణేశా... మన్నించు!

వినాయక చవితి వచ్చిందంటే పెద్దలకే కాదు. పిల్లలకూ పండగే. పెద్దల పూజలో పెద్ద ఎత్తుగడే దాగి వుంటుంది. తాము చేపట్టిన పనులకు విఘ్నాలు కలగకుండా కాపాడతాడన్న(!) నమ్మకంతో గణనాథుణ్ణి పత్రితో అలంకరిస్తారు. కుడుములు, ఉండ్రాళ్లు సమర్పిస్తారు. ఆఖరికి ఎంతో భక్తి శ్రద్ధలతో కోరికల చిట్టా విప్పి చదువుతారు. ఇక చిన్నారులకు చవితి రోజు నుంచి నిమజ్జనం చేసే వరకు రోజూ పండగే. మరి పూజలూ ప్రసాదాలూ పాటలూ డాన్సులూ వుంటే పండగ కాక ఏముంటుంది! కాకపోతే ప్రస్తుతం భక్తులకు... తద్వారా లంబోదరుడికి ... ఇద్దరికీ గడ్డుకాలమే దాపురించింది. సువిశాల తెలుగు గడ్డపై భక్తులకు కొదవు లేదు కదా. పాపం వారిలో సిన్సియర్ భక్తులకు ఒకటే దిగులు పట్టుకుంది.

గణేశ్ చతుర్థి అంటే ఎంత హడావిడి చేసేస్తారు! వీధుల్లో అయితే వేల రూపాయల చందాలు సేకరించి మరీ రకరకాల ఆకారాల్లో భారీ విగ్రహాలు పెట్టేస్తారు. ఇళ్లల్లో మాత్రం బుజ్జి మట్టి వినాయకుడితోనే సరిపుచ్చుకుంటారు. భారీ వినాయకుడికి భారీ లడ్డు చేయించడానికి పోటీ పడతారు. స్వగృహాల్లో మాత్రం ఇంటి నైవేద్యానికే ప్రాధాన్యత. పత్రి, పందిరి, కుడుములు, ఉండ్రాళ్ళు, వడపప్పు, కొబ్బరి...చెప్తుంటేనే లాలాజలం ఉబికిపోదూ.

అదంతా ఒకప్పటి మాట. ఇప్పుడు ఇల్లాళ్లది ఒకటే దిగులు. బియ్యం, పప్పుల ధరలకు రెక్కలు వచ్చినందుకే దిగులు. బియ్యం, పప్పు లేకుండా ఉండ్రాళ్ళు, కుడుములు, పాయసం చేసేదెలా? అని సుదీర్ఘంగా ఆలోచిస్తున్నారు. గతంలో మహిళలు ఒక చోట చేరితే ప్రధానంగా సీరియళ్లు, సినిమాల వంటివి చర్చించుకునేవారు. ఇటీవల ఏ ఇద్దరు ఆడవాళ్లు కలిసినా ఉండ్రాళ్ల సమస్య మీదే మాట్లాడుకుంటున్నారు. టీవీల్లో కొత్త వంటకాల కార్యక్రమం నడిపేవారు సైతం ఇదే ప్రకటిస్తున్నారు. బియ్యం లేని ఉండ్రాళ్లు చేయడం నేర్పిన వారికి భారీ బహుమతి కూడా అంటున్నారు. అయినా సరే ఒక్కరూ కదలకపోవడం చూసి చానళ్లవాళ్లను నీరసం ఆవహించినట్టుంది. పండగనాడు ... ఇళ్లల్లోనూ వినాయకుణ్ణి ఆకులు అలమలతో అలంకరించి...ప్రసాదాల పళ్లేలను ఖాళీగా వుంచేసి ముకుళిత హస్తాలతో తమ గోడు విన్నవించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.

'గణేశా...ఏకదంతా...వక్రతుండా...మమ్మల్ని క్షమించు నాయనా! ఈవేళ నీ ముందు ఇలా రిక్త హస్తాలతో, ప్రసాద పళ్లేలతో నిలవడానికి కారణం మేమని అనుకోకు. మా ఈ దుస్థితికి కారణం మా గణనాథులు. అదేనయ్యా... మా పాలకులు. వారు చేసిన వ్యర్థ విధానాలు, వెర్రి పాలన కారణంగానే బియ్యం, పప్పు, ఉల్లిపాయల ధరలకు రెక్కలొచ్చి ఆకాశంలో చేరి వెక్కిరిస్తున్నాయి. కాబట్టి నిన్ను పస్తులుంచిన పాపం మాది కాదు. మా ఏలికలదే. కాబట్టి వారికి బుద్ధి వచ్చేలా చేయి. అదే మేం కోరుకునేది. తథాస్తు!' అనుకున్నారు మనసులో. ■

◆ మనలో మాట



టపా

వివాహ సందేశం

యాసిడ్ దాడితో సోనాలి అనాకారి కావడమే కాక అంధురాలైంది. అయినా ధైర్యంగా వాస్తవాన్ని అంగీకరించిన మనిషి ఆమె. ధైర్యానికి, స్నేహానికి ప్రతీకలైన సోనాలి, చిత్తరంజన్ పెళ్లి చేసుకొని సమాజానికి చక్కటి సందేశం ఇచ్చారు. జి. వరలక్ష్మి జీవితంలో నేర్చుకోదగిన అనుభవం ఉంది. నిజ జీవితంలో వాస్తవ గమనాన్ని గ్రహించి నడవడం నేర్చుకోలేకపోయింది. ఆదివాసులు ప్రకృతితో కలిసి జీవించడం తెలుసు. ప్రకృతిని పాడు చేసే వారిపై తమ విల్లం బులు గురిపెట్టడం తెలుసునని 'నెగళ్ళు' కవితలో స్వామినాయుడు కంటికి కట్టినట్టు చిత్రీకరించారు.

ఇలిపిల్ల సూర్యనారాయణ, భీమనవారిపేట, విజయవాడ.

పాపం ... సోనాలి ...

వరలక్ష్మి గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. వరలక్ష్మి నాటకాల్లో నటించాలన్న ఉత్సాహంతో ఇంటి నుంచి పారిపోయి.. సినీ రంగంలో దర్శక నిర్మాతగా రాణించడం అభినందనీయం. ఉచితం.. ఉచితం, నేను సోనాలి వ్యాసం చదివి చాలా బాధ కలిగింది. యుద్ధ కళా ఖండం ద్వారా పలు రకాల యుద్ధ విద్యలను తెలుసుకోగలిగాం.

శెట్టివారి జగన్‌మోహన్, సోమల, చిత్తూరు.

కథ బాగుంది

గిజిగాడి గూడు కథ చాలా బాగుంది. ప్రస్తుత పరిస్థితులను కళ్ళకు కట్టినట్లుగా హృదయాన్ని హత్తుకొనేలా ఉంది. బలహీనులు ఈ రోజుల్లో ఏమీ చెయ్యలేరు. ప్రభుత్వాలే పూనుకోవాలి.

తీగెల నరసింహామూర్తి, గోపాల పట్నం, విశాఖ.

అందరి బాధ్యత

ప్రస్తుత సమాజంలో మనిషి ఏ విధంగా మారుతున్నాడు? తన చుట్టూ ఉండే వారిని ఏ విధంగా చూస్తున్నాడు? మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలైన వేళ మనిషి ఏ విధంగా ప్రవర్తిస్తున్నాడు? అనేది గిజిగాడి గూడు కథలో చాలా చక్కగా వివరించారు. అలనాటి షావుకారు జానకి గురించి చాలా చక్కగా వివరించారు. అంతరించిపోతున్న యుద్ధ కళాఖండాలను మరొకసారి గుర్తుకు తెచ్చారు. పురాతన మార్షల్ ఆర్ట్సను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. ఈ వారం కార్టూన్లు బాగున్నాయి.

రాము, ఖాజీపేట, కడప.

తెలుసుకున్నాం

భారత ఉపఖండంలో భిన్న ప్రాంతాలు... భిన్న జాతులు... ఉన్నట్లే భిన్న యుద్ధ కళలున్నాయని ఈ వ్యాసం ద్వారా తెలుసుకున్నాం.కేరళ ఓనమ్ పండుగ పడవల పోటీ ఒక శ్రమైక ఆనందం నింపుకున్న పోటీ, అందుకే అక్కడ ప్రజలకు గెలుపు అయినా ఓటమి అయినా పెద్ద తేడా ఉండదు. పాత తరం వాళ్ళు బీడు భూములలో కష్టించి స్వయం పోషక పంటలు పండించుకొంటూ... తమతో పాటు పక్షులను, ప్రకృతిని పెంపొందించుకొంటూ జీవించేవారు. అదే నేటి తరం వాళ్ళు వాణిజ్య పంటల కోసం వెంపర్లాడడంతో పంట భూములు, ప్రకృతి ఏవిధంగా పాడవుతున్నాయో గిజిగాడి గూడు కథలో ఆవుల వెంకట రమణ చాలా చక్కగా వివరించారు.

దేవరాజు, విజయవాడ

ఈ సంచికలో....

ప్రశ్నను చంపగలరా ?

కవర్ స్టోరీ ———— 14

ఆగస్టు 30వ తేదీ! కన్నడ నేలపై హేతువాది కల్బుర్గీ నెత్తురు చిందిన వేళ. సామాజిక కార్యకర్త ప్రాణాలు బలిగొన్న వేళ. మేధావులనే కాక సామాన్యులనూ కలచివేసిన దారుణ హత్య జరిగిన వేళ. ఇంటికి వెళ్లి తలుపు తట్టి మరీ అత్యంత సమీపం నుంచి కల్బుర్గీని తుపాకీతో కాల్చి చంపిన వైనం దిగ్భ్రాంతితోపాటు ఆగ్రహాన్నీ రగిలించింది. ఆరు మాసాల క్రితం హత్యకు గురైన పన్సారేని, రెండేళ్ల కిందట ముష్కరుల చేతిలో ప్రాణాలు వదిలిన దభోల్కర్‌ను జ్ఞప్తికి చేసిందా ఘటన. నిజానికి దభోల్కర్, పన్సారే, కల్బుర్గీ ముగ్గురూ వృద్ధులు. ఆస్తి తగాదాలు, వ్యక్తిగత శత్రుత్వాలు ఏవీ లేవు. వారు చేసిన నేరం ఏంటంటే సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడానికి, శాస్త్రీయ ఆలోచనా ధోరణిని పెంపొందించడానికి ప్రయత్నించడమే.

కార్టూన్ పంచ్ 3

స్ఫూర్తి 4
చదువుల కొలువు

ప్రత్యేకం 5
పెళ్లి.పండగ.. అన్నీ సంద్రంలోనే

కవిత్వమ్ 10
జీవించడం అంటే ప్రవహించడమే

నవ్వుల్ పువ్వుల్ 11

సినిమా కబుర్లు 14
నాగయ్య కాదు త్యాగయ్య

వింత లోకం 16
తప్పతాగి..గుర్రాల రేస్

ఆదర్శ గ్రామం 17
ఊరందరికి కుంగ్‌ఫూ తెల్సు

కథ 18
షరతు !

రుచి 21
కుడుములు

బాలనేస్తాలు 22
మెగా మండూకం

కొత్త పుస్తకాలు 24
అరుదైన పుస్తకం



సందర్భం -12
సంగీత సామ్రాజ్ఞి

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్ : snehaweekly.praja@gmail.com


సిరియా
గంగాధర్

కార్టూన్ పంచ్


భయం తగ్గడానికి కూడా ఓ మాత్ర ఇస్తాతే!!
?!
అధ్వానస్థితిలో ప్రభుత్వ ఆసుపత్రులు


ఓదార్పు యాత్రా... దీక్షా..? ఓదార్పా ఓదార్పు.. దీక్షా..?! చెప్పమ్మా చెప్పు!!
1
YSRCP కార్యాలయం

చదువుల కొలువు

15 ఏళ్లకే పీహెచ్‌డీలో పరుగులు. అదీ ఎన్విరాన్‌మెంటల్ మైక్రోబయాలజీలో. సుష్మ వర్మ గురించి ఇంతకు ముందే విన్నాం. దేశంలో మరో హరిత విప్లవం సృష్టిస్తానంటోన్న ఈ బాల మేధావి కుటుంబంలో మరో బుడ్డి మేధావి పుట్టుకొచ్చింది. చదువుల కొలువైన ఆ ఇంట్లో ముగ్గురు మేధావులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మాత్రం అక్షర జ్ఞానం అంతంత మాత్రమే.

సుష్మ వర్మ

లక్నోకు చెందిన తేజ్ బహదూర్ అంతంత మాత్రం చదువులతోనే ఆపి ఓ పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. అతడి భార్య ఛాయాదేవికి అసలు చదువంటేనే తెలీదు. కానీ వారి బిడ్డలు మాత్రం చదువుల్లో చాలా ముందున్నారు. ఎంతంటే పది పన్నెండేళ్లకే డిగ్రీలు పూర్తి చేసేంత. సుష్మ వర్మ వారి కూతురే. ఏడేళ్లకే హైస్కూల్ చదివేసి లిమ్కా బుక్ రికార్డ్సులో ఎక్కేసింది. పదేళ్లకు ఇంటర్, 13 ఏళ్లకు డిగ్రీ, 15 ఏళ్లకు పీజీ పూర్తి చేసి పీహెచ్‌డీలోకి అడుగుపెట్టింది. బాబా సాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో పర్యావరణ సూక్ష్మజీవి శాస్త్రంలో పరిశోధన సాగిస్తోంది. సుష్మ అన్నయ్య శైలేంద్ర కూడా బాల మేధావే. అసలు అతడే సుష్మ విజయాలకు ప్రేరణ అని చెబుతుంది. తొమ్మిదేళ్లకే హైస్కూల్ పూర్తి చేసుకున్న శైలేంద్ర 14 ఏళ్లకు కంప్యూటర్సులో డిగ్రీ పూర్తి చేశాడు. ప్రస్తుతం పీజీతో పాటు బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అటు చదువు ఇటు కెరీర్‌ను చక్కగా మలుచుకుంటున్నాడు. వీరి ముద్దుల చెల్లెలు అనన్యనే ఇప్పుడు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్. అన్న, అక్కలను మించి తెలివితేటల్ని ప్రదర్శిస్తోంది ఈ బుడుగు. మూడేళ్ల వయసున్న ఈ చిచ్చర పిడుగు ఇప్పటికే 7వ తరగతి పాఠాల వరకు కానిచ్చేసింది. అతి పిన్న వయసులో పది పూర్తి చేసుకున్న తన అక్క సుష్మ రికార్డును బద్దలు కొట్టినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. అనన్యను ఏ తరగతిలో చేర్పించాలనే చిక్కు ప్రశ్న బహుదూర్‌కు ఎదురైంది. శైలేంద్ర ఇలాగే ఇంటి దగ్గర పెద్ద పిల్లల పుస్తకాలన్నీ తాపీగా చదివేసి తండ్రికి కొత్త కష్టాన్ని పరిచయం చేశాడు. మేజిస్ట్రేట్‌కు విన్నవించి పైతరగతుల్లో చేర్పించడానికి మంజూరు పత్రం తెచ్చుకుని చాలా పాఠశాలలు తిరిగాడు బహదూర్. శైలేంద్రను నాలుగైదు పైతరగతుల్లో చేర్చాలని అడిగితే జోక్ చేస్తున్నాడని అనుకున్న మాస్టార్లు శైలేంద్రకు పరీక్ష పెట్టి చూశారు. వారు విస్తుబోయేలా ఉత్తీర్ణత సాధించే సరికి ఏం పాలుపోక బళ్లో చేర్చుకున్నారు. ఆ తర్వాత కొన్ని ఏళ్లకు సుష్మతో ఇదే పరిస్థితి వచ్చింది బహదూర్‌కు. అన్నయ్య చదివే పుస్తకాల్ని ఏదో కథల పుస్తకాల్లా చదివి పడేసిన సుష్మ అతణ్ని దాటేసి పీహెచ్‌డీలోకి చేరిపోయింది.

మూడేళ్లకే వెయ్యి శ్లోకాలు

ఈ బాల మేధావుల సంగతి తెలిసిన చాలామంది చదువుల కొనసాగింపునకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారు. ఒకప్పుడు ఓ గదిలోనే కుటుంబమంతా సర్దుకునేది. ఇప్పుడు ఓ డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని కష్టంతో కట్టుకోగలిగారు. ఇప్పుడు సుష్మ ప్రశాంతంగా తన గదిలో చదువును ఆస్వాదిస్తోంది. సుష్మకు ఎక్కువగా స్నేహితులు లేరు. అందరూ ఆమె కంటే ఏడెనిమిది ఏళ్లు పెద్దవారు. అయితే పుస్తకాలే ప్రాణమిత్రులైన సుష్మకు ఆ లోటు చెల్లెలి ద్వారా భర్తీ అవుతోంది. అలాగే ఓ పోటీదారు కూడా ఎదురైంది. అక్క పుస్తకాలు కనబడితే చాలు వాటిని కవర్ టు కవర్ చదివేయడం అనన్యకు అలవాటైంది. కూతుళ్లిద్దరూ పుస్తకాల్లో కూరుకుపోతే ఎక్కడ తాము డిస్ట్రర్బ్ చేస్తారేమోనని తల్లిదండ్రులిద్దరూ చాలా నిశ్శబ్దంగా పనులు చక్కపెడుతుంటారు. ఒక్కోసారి గంటలపాటు ఇంటి గుమ్మంలో గడుపుతుంటారు. శైలేంద్ర, సుష్మల పాత జ్ఞాపకాలను, అనన్య ఇప్పటి తెలివితేటలపై కబుర్లలో పడతారు. అలా తరచూ గుర్తొచ్చే ఓ జ్ఞాపకం ఎక్కడ లేని ఆనందాన్ని కలిగిస్తుంది బహదూర్‌కు. సుష్మకు 3 ఏళ్లు ఉన్నపుడు రామచరిత మానస్‌లోని 1000 శ్లోకాలను పొల్లు పోకుండా ఓ స్టేజీపై పాడింది. అది విన్నవారంతా ఆశ్చర్యంలో పడిపోయారట. తన కూతురు బాల మేధావి అన్న విషయం నలుగురు పొగుడుతూ చెబుతుంటే కంట వెంట నీరు ఉబికింది ఆ తల్లిదండ్రులకు. శైలేంద్ర, సుష్మకు కూడా అలాంటి జ్ఞాపకమే ఒకటి ఉంది. ప్రపంచంలోనే గొప్ప మేధావులైన బాలల్ని జపాన్‌లో ఓ చోట చేర్చారు. వారిలో ఈ అన్నాచెల్లెళ్లు కూడా ఎంపికయ్యారు. పేద కుటుంబంలో పుట్టి పెరిగిన వారికి ఓ విదేశీ టూర్, ప్రపంచ నలుమూలలకు చెందిన బాల మేధావి మిత్రుల బృందంతో షికార్లు, ముచ్చట్లు అదో మరపురాని గురుతుల్ని మిగిల్చేసింది అంటుంటారు ఇప్పటికీ. అనన్యకు కూడా అలాంటి అవకాశం రావాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. వింతైన పరిస్థితులు ఎదురయ్యాయి కూడా. పీహెచ్‌డీ చదువులో భాగంగా ప్రయోగ శాలకు వెళ్లిన సుష్మను చూసి తోటి విద్యార్థులు ఎవరో స్కూల్ పిల్ల సరదాగా ల్యాబ్ చూడటానికి వచ్చిందని అనుకున్నారట. శైలేంద్రను స్కూల్లో పైతరగతుల్లో చేర్పించేందుకు వెళితే 'ఆ మాత్రం చదువు రాదా. నర్సరీ బదులు పైతరగతులకు టిక్ కొట్టారని' ప్రిన్సిపాల్ అన్నారట. ఇలా పలకా బలపం స్టేజీలోనే పైతరగతుల చుట్టూ తిరుగుతున్న ఈ అన్నాచెల్లెళ్లకు సాధారణ బాల్యం కాస్త దూరమైంది. వారు కోరుకున్నదల్లా తమకన్నా ఓ అక్షరం ముక్క పిల్లలు నేర్చి మంచి స్థానంలో నిలబడాలని. పిల్లలు కూడా అదే పనిగా చదివిన సందర్భాలు తక్కువే. ఉదయం 4 గంటలకు నిద్ర లేచి ఏడింటి వరకు పునశ్చరణ చేసుకుని స్కూల్ వెళ్లడం, 5 గంటలకు తిరిగి వచ్చాక ఓ రెండు గంటలు బ్యాడ్మింటన్ లాంటి ఆటల్లో పడటం, 9 గంటల కల్లా నిద్రకు ఉపక్రమించడం అంతే వారి దినచర్య. పరీక్షలప్పుడు ఎవరికైనా తప్పదు కాస్త ఎక్కువ సేపు చదవడం. పిల్లలు ఇష్టపడి చదివితే ఇలా తేలిగ్గా తరగతుల్ని దాటేస్తారని, వారిని కష్టపెట్టి చదివించడం మంచి పద్ధతి కాదనేది తేజ్ బహదూర్ మాట. ✦

పెళ్లి..పండగ...అన్నీ సంద్రంలోనే

సంద్రమే జన్మస్థలం. అలలే ఊయలలు. జలమే జీవనం. జీవితమంతా సముద్రంలో సాగిపోయే సామా బజావా తెగలకు నేల ఎప్పుడో దూరమైంది. తూర్పు ఆసియా మలయ తీరాల్లో పడవ ఇళ్లలో బతికే వీరు కేవలం సముద్రంపైనే మనుగడ సాగించే అతి అరుదైన జాతికి చెందినవారు.

తెగల్లో

సముద్ర జిప్సీలు లేదా నొమాడ్‌లని పిలిచే వీరి దిన చర్య అంతా సముద్రంలోనే గడిచిపోతుంది. మలేషియా, ఇండొనేషియా, ఫిలిప్పీన్స్, బోర్నియా సముద్ర తీరాల్లో తారసపడతాయి సామా బజువా తెగలు. సుమారు పది లక్షల జనాభా ఉన్న ఈ జాతిలో ముఖ్యంగా సామా, తహవాన్, లావ్‌త్ తదితర పది రకాల తెగలున్నాయి. వారు నివసించే ద్వీప ప్రాంతాన్ని బట్టి ఈ పేర్లు ఉంటాయి. ఒక్కో తెగకి ఒక్కో భాష, ఆచారం, కట్టుబాటు ఉంటుంది. సాధారణంగా ఒక తెగ వ్యవహారాల్లో మరో తెగ జోక్యం చేసుకోదు. వారు తిరిగే ప్రాంతాల్లో చొరబడదు. ఎప్పుడైనా అవసరం వస్తే బహసా బజావ్ లేదా సినమా అనే ఉమ్మడి భాషలో మంతనాలు సాగిస్తారు. మంచినీరు, బియ్యం వంటి నిత్యావసరాలు తీసుకునేందుకో, తమ ఉత్పత్తులను, మత్స్య సంపదను అమ్ముకోవడానికో, పడవలను తయారు చేసుకోవడానికో, మరణించినవారిని పూడ్చి పెట్టడానికో తప్ప నేల మీదకు రారు. ఎప్పుడూ సముద్రంలో కలియతిరుగుతూ ఉండే వీరు తీరానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో సముద్రం మధ్యన పడవలపై ఇళ్లను కట్టుకుంటారు. ముత్యాలు,

వీరి శరీరతీరులోను చాలా మార్పులు కనిపిస్తాయి. నీటి అడుగున తక్కువ కాంతిలో స్పష్టంగా చూసేలా వీరి కళ్లు పరిణామం చెందాయి. నేలపై ఉండేవారి కన్నా వీరి కళ్లు రెండు నుంచి మూడింతలు విజువల్ ఆక్యుటీ కలిగి ఉంటాయని పరిశోధనలో తేలింది. వారి కనుపాపలు మనకన్నా కాస్త చిన్నగా ఉంటాయి. 5 నిమిషాల పాటు ఊపిరి బిగపట్టగలిగి ఫ్రీ డైవ్ ద్వారా చేపల్ని పడతారు. చిన్నపిల్లలు కూడా ఫ్రీ డైవ్ ద్వారా చేపల వేట సాగిస్తారు. చిన్నప్పుడే వీరి కర్ణభేరులకు చిన్న గాట్లు పెట్టుకుంటారు. సముద్రంలో ఎక్కువ సేపు గడిపితే వచ్చే శ్రవణ సమస్యల నుంచి ఇది బయటపడేస్తుందని భావిస్తారు. వేగంగా ఈత కొట్టే ఈ తెగల వారికి సముద్రంలో చిన్న మార్పుల్ని ఇట్టే పసిగట్టేస్తారు. కాలాన్ని గంటలు నిమిషాల్లో కాకుండా

పగడాలు, చేపల వేట ప్రధాన వృత్తి కాగా సముద్ర మొక్కలను సేకరిస్తారు. ఒక్కో అవసరానికి ఒక్కో రకం పడవలను ఉపయోగించే వీరిలో చిన్నపిల్లలకు కూడా ప్రత్యేక పడవలను తయారుచేస్తారు. పేరలున్, జెంగింగ్, బాలుత్, లెప, వింట, పిలాంగ్‌లే ఆ రకాలు. ఒంబొహ్ దిలాత్ అనే సముద్ర దేవుణ్ని కొలిచే తెగలు ఆత్మల పడవలను విడిచిపెట్టే సంప్రదాయాన్ని ఎక్కువగా పాటిస్తాయి. వీరిపై మలై, భారతీయ, ఇస్లామిక్ సాంస్కృతిక ప్రభావం స్పష్టంగా కనబడతుంది. మూడేళ్ల పిల్లలు కూడా చేపపిల్లల్లా సముద్ర జలాల్లో ఈదులాడుతూ ఆటల్లో మునిగి తేలుతుంటారు. షార్క్‌లను పెంచుకుంటారు.

ల్యాండ్ సిక్‌నెస్

వేయి సంవత్సరాల కిందటే వీరి పూర్వీకులు నేలను విడిచి సముద్ర జీవనాన్ని ఆశ్రయించడంతో

ఆటుపోట్లు, ప్రవాహ వేగాల్లో మార్పులు, నీటి చలనాలకు అనుగుణంగా కాల, క్రియ నిర్ణయం చేస్తారు. ఇలా మొత్తం సముద్రంతో అనుబంధాన్ని కలిగి ఉన్న వీరు నేలపైకి వస్తే 'ల్యాండ్ సిక్‌నెస్'కు లోనవతారట. ఎక్కువ కాలం నేలపై గడపకుండా త్వరగా పనులు ముగించుకుని నీళ్లపైకి చేరుకుంటారు. పెళ్లిళ్లు, పండగలు, పబ్బాలు,... అన్నీ అక్కడే జరిగిపోతాయి. తుఫాన్‌ల కాలంలో చిన్న పడవలను ఆశ్రయించి ఆ పరిస్థితులుండే ప్రాంతాలకు దూరంగా సముద్ర జలాల్లో విహరిస్తుంటారు.

కారణం అదీ!

క్రీ.శ. 10 నుంచి వీరిలా సముద్ర జీవనానికి మళ్లారనే విషయాన్ని ఎక్కువ మంది చరిత్రకారులు విశ్వసిస్తారు. వీరిలా ఎందుకు నేలను విడచి సముద్రాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందనే దానిపై ఆ జానపదాల ద్వారా ఇతమిత్థంగా తెలుస్తుంది. జాంబాగ్వా లేదా సులూ ద్వీప సముదాయాల్ని పరిపాలించే ఓ చక్రవర్తి కుమార్తె సముద్రంలో తప్పిపోవడంతో ఆమెను వెతుకుతూ వచ్చినవారు చివరకు ఆమె దొరకకపోయే సరికి ప్రాణ భయంతో ఆ రాజ్యానికి దూరంగా పడవల్లోనే కుటుంబాలతో గడపడం ప్రారంభించారని ఒక కథ. ఓ దేశ రాజకుమారిని మరోదేశపు రాజకుమారుడు ఎత్తుకుపోవడంతో యుద్ధానికి వెళ్లిన ఓ దళం విఫలమై రాజుకు ముఖం చూపించలేక ఇలా సముద్ర జీవనాన్ని ఎంచుకున్నట్టు మరో కథనం. కొందరి వాదన ప్రకారం భారీగా మత్స్య సంపద ఉండే ఈ ప్రాంతాల్లో నేలపై కంటే నీళ్లపై బతికితేనే వర్తకం పుంజుకుంటుందనే ఉద్దేశంతో ఇలా నీటిని చేరారని అంటారు. ఏదేమైనా మిగతా ప్రపంచానికి పూర్తి భిన్నంగా ఉండే వీరి జీవన విధానం మనిషి విపరీత పరిస్థితుల్లోను మనుగడ పోరాటానికి అద్దం పడుతుంది.

-జేఎస్పీ



ఆగస్టు 30వ తేదీ! కన్నడ నేలపై హేతువాది కల్బర్గీ నెత్తురు చిందిన వేళ. సామాజిక కార్యకర్త ప్రాణాలు బలిగొన్న వేళ. మేధావులనే కాక సామాన్యులనూ కలచివేసిన దారుణ హత్య జరిగిన వేళ. ఇంటికి వెళ్లి తలుపు తట్టి మరీ అత్యంత సమీపం నుంచి కల్బర్గీని తుపాకీతో కాల్చి చంపిన వైనం దిగ్భ్రాంతితోపాటు ఆగ్రహాన్నీ రగిలించింది. ఆరు మాసాల క్రితం హత్యకు గురైన పన్సారేని, రెండేళ్ల కిందట ముష్కరుల చేతిలో ప్రాణాలు వదిలిన దభోల్కర్‌ను జ్ఞప్తికి చేసిందా ఘటన. నిజానికి దభోల్కర్, పన్సారే, కల్బర్గీ ముగ్గురూ వృద్ధులు. ఆస్తి తగాదాలు, వ్యక్తిగత శత్రుత్వాలు ఏవీ లేవు. వారు చేసిన నేరం ఏంటంటే సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడానికి, శాస్త్రీయ ఆలోచనా ధోరణిని పెంపొందించడానికి ప్రయత్నించడమే. మూఢ నమ్మకాలను, అంధ విశ్వాసాలను ప్రశ్నించడమే. వాటికి ఎవరూ బలికాకూడదన్నదే ఈ త్రిమూర్తుల కోరిక. మూఢ విశ్వాసాలను ప్రేరేపించే వారినీ, చేతబడుల వంటి ప్రక్రియలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నవారినీ శిక్షించే చట్టం తీసుకురావాలని ఉద్యమించారు. ఆ కారణంగానే మతోన్మాదులు వారిపై కక్ష కట్టి.. పథకం ప్రకారం ప్రాణాలు తీసేశారు. మూఢ విశ్వాసాలను, అభివృద్ధి నిరోధక అంశాలను ప్రశ్నించారన్న నెపంతో వీరిని చంపేశారు. కానీ ప్రశ్నను చంపగలరా?

ప్రశ్నను చంపగలరా ?

- కె. అంజన



దభోల్కర్

పన్సారే



కల్బర్గీ

ఎందుకీ అరాచక హత్యలు? ఏం ఆశించి చేసినదీ హత్యాకాండ? ఇంతటి అమానుషానికి పాల్పడిన ముష్కరులెవరు?

బాబాల బండారం బైటపెట్టేవారు

డా॥ నరేంద్ర దభోల్కర్! వృత్తి రీత్యా వైద్యుడే అయినా గొప్ప హేతువాది. సామాజిక కార్యకర్త. సాదాసీదా జీవనం ఆయనది. సామాజిక ప్రగతిశీల పోరాటాలకు అస్తిత్వ ఉద్యమాలకు, కేంద్రమైన మహారాష్ట్రలో ... మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడడమే కాక, ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు విశేష కృషి చేశారు. మూఢ విశ్వాసాలను ప్రేరేపించే వారినీ, చేతబడుల వంటి ప్రక్రియలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నవారినీ శిక్షించే చట్టం తీసుకురావాలని ఉద్యమించారు. ఆ మేరకు ఒక ముసాయిదా రూపొందించారు (అది తర్వాత ఆమోదం పొందింది కూడా). అందుకోసం ఓ సంస్థను స్థాపించి రాష్ట్ర వ్యాప్తంగా 180 కార్యాలయాలను కూడా ఏర్పాటు చేశారు.... ప్రతి గ్రామం వెళ్లి అక్కడి బాబాలు, స్వామీజీలు చేసే మోసాలను, చెప్పే అబద్ధాలను ఎండగట్టారు. వారి దగ్గర ఎలాంటి శక్తులు లేవని, వుంటే నిరూపించమని కూడా సవాల్ విసిరారు. గణేష్ చతుర్థి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వేలాది విగ్రహాల నిమజ్జనంతో స్థానిక చెరువులు, నదులు ఏ విధంగా కలుషితం అవుతున్నాయో కూడా వివరించారు. జంతు బలులకు వ్యతిరేకంగానూ ఉద్యమించారు. కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. తన కార్యకర్తలతో కలిసి రాష్ట్రంలోని పలు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల్లో హేతువాద ఆలోచనను కలిగించేందుకు ప్రయత్నించారు. ఈ విషయమై ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు కూడా నడిపారు. ఈ క్రమంలోనే మతోన్మాదుల హెచ్చరికలకు, బెదిరింపులకు గురై చివరకు 2013లో ఆయన ప్రాణాలు కోల్పోయారు.

చరిత్ర చెప్పారంతే

గోవింద్ పన్సారే. మహారాష్ట్రకు చెందిన సిపిఐ నాయకుడు. హేతువాది. 'మహారాష్ట్ర అంధశ్రద్ధ నిర్మూలన్ సమితి' స్థాపించి మూఢ విశ్వాసాలపై రాజీ లేని పోరు సాగించారు. పన్సారే మొత్తం 21 పుస్తకాలు రచించారు. వాటన్నింటిలోకి మరాఠా రాజు శివాజీ జీవితంపై ఆయన రచించిన 'శివాజీ కోన్ హోతా' అత్యంత ప్రజాదరణ పొందింది. హిందూ మత శక్తులు శివాజీని హిందూ రాజుగా

చిత్రించడాన్ని తన రచన ద్వారా తిప్పికొట్టారు. వాస్తవానికి శివాజీ లౌకిక ప్రభువని, ముస్లింలను సైన్యాధికారులుగా నియమించాడని, మహిళలను గౌరవించేవాడని, ప్రధానమైన పదవులలో దళితులను నియమించాడని ఆ గ్రంథం ద్వారా ప్రపంచానికి వెల్లడించారాయన. ఈ పుస్తకం కన్నడ, ఉర్దూ, గుజరాతీ, ఇంగ్లీషు, హిందీ వంటి పలు భాషల్లోకి తర్జుమా అయ్యింది. అంతేకాక... అనేక సామాజిక అంశాలపై అలుపెరగని పోరు చేశారు. కుమారులు కలగాలని చేసే పుత్రకామేష్టి యాగాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. కులాంతర మతాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు...ఒక కేంద్రాన్ని కూడా నిర్వహించారు. గాంధీని చంపిన నాథూరామ్ గాడ్సేని గొప్ప వ్యక్తిగా ప్రచారం చేయచూసిన బిజెపి ఎత్తుగడను తిప్పికొట్టేందుకు ఆయన గట్టి ప్రయత్నం చేశారు. కొల్హాపూర్‌లో విగ్రహాల నిమజ్జనానికి వ్యతిరేకంగా దభోల్కర్‌తో కలిసి ప్రచారం చేశారు. పలు సామాజికోద్యమాలతో ఆయనది చిక్కటి అనుబంధం. మరీ ముఖ్యంగా ఇంటి పనివారు, ఆటో రిక్షా కార్మికులు, పాల ఉత్పత్తిదారులు వంటి అసంఘటిత రంగ కార్మిక సమస్యల పరిష్కారానికై పోరాడారు. టోల్ ట్యాక్స్‌కు వ్యతిరేకంగా కూడా ఆయన ఉద్యమించారు. చాలా కాలంగా మతోన్మాదుల నుంచి, ఆయా సంస్థల నుంచి వస్తున్న హెచ్చరికలను ఏమాత్రం లెక్క చేయలేదు పన్సారే. రిటైర్డ్ పోలీసు అధికారి ఎస్.ఎమ్. ముష్రిఫ్ రచించిన 'హు కిల్డ్ కర్కారే?' (కర్కారేని ఎవరు చంపారు?) పుస్తకంపై చర్చాగోష్టి జరిపాక కూడా పన్సారేకి బెదిరింపులు వచ్చాయి. చివరికి ఆ ముష్కరుల చేతిలో ఈ ఏడాది ఆరంభంలో తుపాకీ గుళ్లకు బలయ్యారు.



మూఢ విశ్వాసాలు వదలమన్నారు

ప్రొఫెసర్ ఎం.ఎం.కల్బుర్గీ ప్రముఖ కన్నడ సాహితీవేత్త. హేతువాది.

కర్నాటకలోని ప్రతిష్టాత్మక హంపీ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్. కన్నడ భాషా సంస్కృతుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ప్రాచీన కన్నడ సాహిత్యం, జానపదం, మతం, సంస్కృతిపై ప్రామాణిక రచనలు చేశారు. మొత్తం మీద వీరి కలం నుంచి 150 పైగా గ్రంథాలు వెలువడ్డాయి. 450 పరిశోధనా పత్రాలను సమర్పించారు. వచన సాహిత్యంపై గట్టి పట్టు సంపాదించారు. కన్నడ నేల గొప్ప సాహితీపరులనే కాక, మూఢ విశ్వాసాలను దునుమాడే యోధులనూ అందించింది. వీరశైవ వ్యవస్థాపకుడు బసవన్నను కన్న గడ్డ కూడా. శివభక్తి కోణంలో 12వ శతాబ్దంలోనే సామాజిక అసమానతలను దునుమాడిన సాహసి బసవన్న. ఆ పరంపరను కొనసాగిస్తూ రచనలు చేసిన సాహితీ దిగ్గజాలకు కొదవే లేదు. అంతటి విశిష్టత కలిగిన బసవన్న సాహిత్యంపైనా, తాత్వికతపైనా కల్బుర్గీ పరిశోధనలు చేశారు. వీరశైవులపై, వారి సాహిత్యంపై లోతైన అధ్యయనం చేశారు. తన రచనలతో బసవన్న ఆశించిన మార్పును, విలువలను చాటి చెప్పేందుకు, ప్రజలను తన రచనలతో చైతన్యవంతులను చేసేందుకు చివరి వరకు కృషి చేశారు. మతం, సంస్కృతి వంటి అంశాలపై ప్రామాణిక రచనలు చేశారు. కన్నడ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు అందుకున్నారు. బసవన్న విలువలను, ఆచరణను విస్మరించి కన్నడ నాట బసవన్న అనుచరులమని చెప్పుకుంటున్నవారు అర్థంలేని మత విశ్వాసాల్లో కూరుకుపోతున్నారన్నది ఆయన విమర్శ. దభోల్కర్ మరణానంతరం మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూఢ విశ్వాసాల నిరోధక చట్టం వంటిది కర్నాటకలో చేయాలని ఆయన పోరాడారు. ఇది కొందరికి కంటగింపుగా తయారైంది. విగ్రహారాధనను కూడా ఆయన వ్యతిరేకించారు. మొత్తంమీద ఆయన విగ్రహారాధనను, మూఢ విశ్వాసాలను ఖండించడం వీర శైవులకే కాక విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ వంటి మత సంస్థలకు ఆగ్రహం తెప్పించింది. మత విశ్వాసాల ఆధారంగా చరిత్రను పునర్లిఖించే ప్రయత్నం చేస్తున్న శక్తులకు కల్బుర్గీ పరిశోధనాంశాలు కంటకాలుగా తయారయ్యాయి. దాంతో మతోన్మాద శక్తులు ఆయనపై విమర్శలు గుప్పించడమే కాదు. దూషించి, బెదిరింపులకు, దాడులకూ పాల్పడ్డారు. అనేకసార్లు ఆయన ఇంటిపై రాళ్లు, సోడా బుడ్లు విసిరి ఆటవికులమని కూడా నిరూపించుకున్నారు. దాంతో కల్బుర్గికి పోలీసుల రక్షణ వలయం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఈమధ్యే ఆయన కోరిక మేరకు పోలీసులను తొలగించారు. ఇది జరిగిన కొద్ది రోజులకు ఆగస్టు 30వ తేదీన ధార్వాడ్ లోని ఆయన స్వగృహంలో ముష్కరుల తుపాకీ గుళ్లకు బలి అయ్యారు.



బెదిరింపుల పర్వం...

కల్బుర్గీ హత్యతో ఆగలేదా ముష్కరులు. ఉన్మాదంతో రెచ్చిపోయారు. దక్షిణ కన్నడ జిల్లాకు చెందిన బజరంగ్ దళ్ కో కన్వీనర్ భవిత్ శెట్టి 'నిన్న యు.ఆర్.అనంతమూర్తి, నేడు కల్బుర్గి. హిందూత్వాన్ని అవహేళన చేసిన వారికి కుక్క చావు తప్పదు. ప్రియమైన కె.ఎస్.భగవాన్ తర్వాత నువ్వే అంటూ వివాదాస్పద ట్వీట్ కూడా చేశాడు. పోలీసులు అతణ్ణి అరెస్టు చేయడంతో పాటు భగవాన్‌కు భద్రత కల్పించారు. ఇది కేవలం ఆగ్రహంతో చేసిన వ్యాఖ్యే తప్ప అటువంటి ఉద్దేశం తనకు, తన వారికి లేదని వాదించి అప్పటికి బైట పడే ప్రయత్నం చేశాడు. భగవాన్ మైసూర్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్. విగ్రహారాధనను, పురాణాలను విమర్శించడానికి ఏమాత్రం వెనుకాడరు. ఈ హత్య తర్వాత కూడా ఆయన తన దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించడం అభినందనీయం.

- గతంలో మోడీ ముఖ్యమంత్రిగా వుండగా గుజరాత్‌లో జరిగిన జాతి హత్యాకాండ లోతుపాతులు వెలికి తీసి కోర్టుల కెక్కించినందుకు తీస్తా సెతల్వాద్‌ను అనేక కేసుల్లో ఇరికించిందీ ప్రభుత్వం. తీస్తా నడుపుతున్న ఎన్జీఓ సంస్థ లైసెన్సును సైతం నిలిపి వేసింది.
- మోడీ అకృత్యాలను అధికారికంగా బయటపెట్టి కోర్టులకు సమర్పించిన పాపానికి ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్‌ను సర్వీస్ నుంచి తొలగించి ప్రతీకారం తీర్చుకుంది.
- తమిళ రచయిత పెరుమాళ్ మురుగన్ నవల 'మథోరుభాగన్' విషయంలో జరిగిన దారుణం చూశాం. తాము మాత్రమే సంస్కృతీ పరిరక్షకులుగా చెప్పుకుంటూ సృజనాత్మక శక్తికి, భావ ప్రకటన స్వేచ్ఛకు సంకెళ్లు వేయడం చూస్తున్నాం. హిందూత్వ శక్తులు చేసిన దాడులతో తనలోని రచయిత చనిపోయాడని కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే మిగిలివున్నాడని పెరుమాళ్ ప్రకటించడాన్ని బట్టే ఆయనెంతగా గాయపడ్డారో అర్థం చేసుకోవచ్చు.
- ఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీని కూడా విడిచిపెట్టలేదు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ముందుకు తెచ్చి నెహ్రూ పేరును, ఆయన లౌకిక దృక్పథాన్ని, ఆలోచనలను తుడిచిపెట్టే ఆలోచన చేస్తోంది. వాజ్‌పేయి హయాంలో పార్లమెంటులో వీర్ సావర్కర్ చిత్రపటం అమరిస్తే ఇప్పుడు ఏకంగా గాడ్సేను దేశభక్తుడంటున్నారు.



పెరుమాళ్ మురుగన్

- కర్నాటకలో సంస్కృతీ పరిరక్షకులమంటూ 'శ్రీరాం సేన' పేరిట కొందరు ఆ మధ్య పబ్బుల్లోనూ, పార్కుల్లోనూ యువ జంటలను చితకబాదేసి భీతావహం సృష్టించారు. దాంతో సాధారణ ప్రజా జీవనానికి కూడా సంఘ పరివార్ దాడుల ముప్పు ఏ స్థాయిలో వున్నదో తెలిసిపోయింది.
- ఇక బి.జె.పి నాయకత్వాన నడుస్తున్న మోడీ పాలనలో దర్శకులు, కళాకారులపై చేస్తున్న దాడులు అన్నీ ఇన్నీ కావు. తమకు అంగీకారం కాని చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లలలో తెరలను చించివేయడం, కళాఖండాలను తగలబెట్టడం, కళాకారులను బెదిరించడం, భౌతిక దాడులకు సైతం పాల్పడడం షరా మామూలే అయిపోయింది. ఈ ఏడాదిన్నర కాలంలో ఇలాంటి దాడులెన్నో.

దాడులు ... హత్యలు ... ఇంకానా!

కాషాయ దళ వికృత చేష్టలను, దాడులను కట్టడి చేయడంలో కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం వహించడమే కాదు. అవి స్వల్ప ఘటనలనీ వ్యక్తిగత అభిప్రాయాలనీ బిజెపి నేతలు దాటవేస్తున్నారు. తమ మౌనంతో వాటికి ఊతం కూడా ఇస్తున్నారు. దభోల్కర్ హంతకులను ఇంత వరకు పట్టకోలేదు. వారిని తక్షణం నిర్బంధించి చర్యలు తీసుకొని వుంటే ఇవాళ కల్బుర్గిని కోల్పోయేవాళ్లం కాదు. పన్సారేని పొట్టన పెట్టుకున్న వాళ్ల జాడ కూడా ఇంతవరకు పట్టుకోలేకపోయారు.

అన్నిటినీ మించి మనది భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం. సంస్కృతి, తాత్వికతలోనూ బహుళత్వం వుంది. ఈ విలక్షణతను హిందూత్వ ఛాందస శక్తులు భరించలేకపోతున్నాయి. మెజార్టీ మతమైన హిందూ మతం అది కూడా తాము చెప్పిన ప్రకారమే వుండాలనే ఫాసిస్టు ధోరణితో కవులు, రచయితలు, కళాకారులు, మేధావులు, హేతువాదులపై దాడులకు తెగబడుతున్నాయి. హిందూత్వ ఛాందస వాద భావజాలాన్ని సమాజంలోకి చొప్పించేందుకు ప్రయత్నించడంతోపాటు అభ్యుదయ హేతువాద దృక్పథం కలిగిన వారిని హతమార్చడానికి సైతం వెనుకాడడం లేదు. ఒక గొంతు లేవకుండా దానిని నొక్కి వేయడం, ఒక ఆలోచనను తట్టుకోలేక హత్య చేయడం ప్రమాదకరం. వెయ్యి ఆలోచనలు సంఘర్షించినప్పుడు సమాజ పురోగతికి దారులు తెరుచుకుంటాయి. నూతనత్వం విప్పారుతుంది. ఎదుటి వారి రచనలతోనూ, భావాలతోను విభేదించినప్పుడు వాటిని ప్రశ్నించి, అవి తప్పని నిరూపించాలి. తాము చెప్పేది ఎలా సరైందో నిరూపించుకోవాలి. అంతేకానీ తమకు భిన్నమైన భావాన్ని, తత్వాన్ని కలిగివున్న వారిని హత్య చేయడం ఉన్మాదమే. భారత రాజ్యాంగంలోని మార్గనిర్దేశక సూత్రాల ప్రకారం ప్రభుత్వాలు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే భూమిక నిర్వహించనప్పుడు, వాటిని ప్రశ్నించే వైజ్ఞానిక, సామాజిక విప్లవకారులు శత్రువులుగా కనిపిస్తున్నారు. అందుకే నిందితులను కఠినంగా శిక్షించడంతోపాటు, ఇటువంటి చర్యలను సహించేది లేదన్న సందేశాన్ని వెంటనే ఇవ్వాలి. ప్రజాస్వామిక ఆలోచనా ధోరణి, వైజ్ఞానిక దృక్పథం గల వారంతా ప్రభుత్వాలపై ఆ విధంగా ఒత్తిడి తీసుకురావడమే గాక తెగబడి దాడులు హత్యలు చేస్తున్న మతోన్మాద శక్తులను నిలవరించేందుకు నిలబడి పోరాడాలి. ఇలాంటివాటికి భయపడబోమని హెచ్చరించాలి.

✦

కె.ఎస్. భగవాన్

కాలం స్తంభించినపుడు గ్రామసీమ ఎలా ఉంటుందో చూడాలంటే సిద్ధగిరి మ్యూజియాన్ని సందర్శించాల్సిందే. సమిష్టి గ్రామీణ సమైక్య జీవనాన్ని కళ్లకు కడుతూ అక్కడ లైఫ్ సైజ్ బొమ్మల కొలువు కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఏకంగా గ్రామాన్నే చెక్కేశారు. కనుమరుగవుతున్న సంప్రదాయ గ్రామ జీవన సౌందర్యాన్ని పదిలం చేశారక్కడ.

గ్రామసీమ కాలమాగితే..

మహారాష్ట్రలోని కొల్హాపూర్‌కు పది కిలోమీటర్ల దూరంలో కనేరీ వద్ద ఉంది ఈ మ్యూజియం. పూణేకి 280 కిలోమీటర్లు, ముంబైకి 400 కిలోమీటర్ల దూరంలో ఉండే కనేరీ బెంగళూరు నుంచి పూణేకి వెళ్లే 4వ నంబర్ జాతీయ రహదారిలో తగులుతుంది. మ్యూజియానికి తీసుకువెళ్లే దారి వద్దే చూపు తిప్పునివ్వని బొమ్మలు మీకు ఆహ్వానం పలుకుతాయి. చాలా మంది ఇక్కడ కాసేపు ఆగి ఫొటోలు దిగుతారు. లోపలికి వెళ్లాక ఫొటోలు నిషిద్ధం. దారి వెంట వెళుతున్నపుడే కుటీర వాతావరణం స్పష్టంగా తెలుస్తుంది. 1200 ఏళ్ల కాలం నాటి సిద్ధగిరి మఠం ఆశ్రమంలో భాగమైన ఈ గ్రామజీవనం మ్యూజియం 12 ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. దేశంలో అతి పెద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియాల్లో ఇది ఒకటి. మ్యూజియం ప్రధాన ద్వారం ఎదురుగానే మనకు మినియేచర్ టౌన్ మోడల్ ఎదురుపడుతుంది. పక్కనే సౌర కాలమానాన్ని చూపే రాశీ ఉద్యాన్ అనే తోట ఉంటుంది. ఈ మ్యూజియం కళాత్మకతను పట్టి చూపుతూ ఎదురుగా ఓ ఎద్దు బొమ్మ... దాన్ని కెమెరాలో బంధించే వ్యక్తి బొమ్మ ఉంటాయి. అయితే అకస్మాత్తుగా చూస్తే ఎద్దు శిల్పాన్ని ఓ వ్యక్తి ఫొటో తీస్తున్నాడని భ్రమ పడతారు. ప్రవేశ రుసుము తక్కువే.

రుషి విహారం..

మ్యూజియంలోకి అడుగిడగానే భూగర్భ సొరంగ మార్గంలోకి దారి కనిపిస్తుంది. ఆ దారిన కాస్త దూరం నడిచాక కాలాన్ని వేల ఏళ్లకు వెనక్కు తిప్పినట్టు గుహాలయాలు ఎదురుపడతాయి. దిగువగా ఉండే ఆ గుహల్లో ప్రాచీన కాలానికి చెందిన మహర్షులు, శాస్త్రవేత్తలు, అభ్యాసకుల 34 మంది రూపాలు ఆకట్టుకుంటాయి. వీరంతా ఎవరి పనుల్లో వారు మునిగిపోయినట్టు వీటిని చెక్కారు. గురుకుల విద్యా విధానాన్ని చాటి చెప్పేట్టు పతంజలి సన్నివేశాన్ని రూపొందించారు. వరాహమిహిరుడు, ఆర్యభట్ట పరిశోధనలో నిమగ్నమైనట్టు కనిపిస్తారు. ఇక్కడ ఏకలవ్యుని ధనుర్విద్య అభ్యాసన సన్నివేశం ఆకట్టుకుంటుంది. జీవం పుట్టిపడేలా చెక్కిన కళాకారుల్ని ప్రశంసించకుండా ఉండలేం. అప్పటి వారి వస్త్ర ధారణ, పరికరాలు, ఆసనాలు తదితరాలన్నింటినీ వివరించే ప్రయత్నం చేశారు. వేల ఏళ్లనాటి వాతావరణాన్ని పరిచయం చేశారు. లైటింగ్ సిస్టమ్ కూడా అప్పటి పరిస్థితులకు తగ్గట్టే ఏర్పాటు చేశారు. ఇక్కడ మాత్రమే మనకు వివరణ బోర్డులు కనిపిస్తాయి. మునుల పేర్లు, వారు అధ్యయనం చేసే విషయాలు, సన్నివేశాల క్రమం తదితర సమాచారమంతా మనం చదివి తెలుసుకోవచ్చు. మరో ప్రత్యేకత పరిసరాలకు తగ్గట్టుగా పక్షుల కిలకిలారావాలు, ఇతర శబ్దాలను వినిపించే వ్యవస్థ కూడా ఉంది. ఏదో టైమ్ మెషీన్లో ఆ కాలానికి ప్రయాణం చేసిన భావన కలుగుతుందని చాలా మంది సందర్శకులు చెబుతారు.

గ్రామాన్ని నిలిపి..

ప్రాచీన రుషుల సన్నివేశాల బ్లాక్ దాటిన తర్వాత అసలైన గ్రామీణ చిత్రం కనుచూపు మేరంతా విస్తరించి మైమరిపిస్తుంది. ఒకప్పటి గ్రామ పరిసరాలు ఎలా ఉండేవో ఇక్కడ చూసి తెలుసుకోవచ్చు. పొందికైన గడ్డి ఇళ్లు, బావులు, నీటి మడుగులు, పొలాలు, కచ్చా రోడ్లు, పశువుల కొట్టాలు, ధాన్యాగారాలు, రచ్చబండలు, ఈత కొలనులు, గుళ్లు, చికిత్సాలయాలు ఇలా ప్రతిదీ అక్కడ చూడొచ్చు. ఆయా చోట్ల లైఫ్ సైజ్ గ్రామీణుల బొమ్మలు ఆయా పనులు చేస్తున్నట్టు సన్నివేశాల్ని చిత్రీకరించారు. గ్రాసానికి వెళుతున్న ఆలమంద, కాపర్లు, నాట్లు వేస్తున్న మహిళలు, ఎడ్లతో పొలం దున్నుతున్న రైతన్నలు, బావి దగ్గర కావిడి మోస్తున్న పెద్దలు, ఇంటి వరండాలో పిల్లోణ్ని ఆడిస్తున్న మాతృమూర్తి, గాజుల బుట్టతో ఎదురుపడే స్త్రీ, నూలు వడకుతున్న ఆలుమగలు ఇలా పల్లెలో కనిపించే ప్రతి దృశ్యాన్ని నిక్షిప్తం చేశారు. 18 వ్యవసాయాధారిత వృత్తుల కుటుంబాలు, 12 సహాయ వృత్తుల కుటుంబాల సమిష్టి కృషిని కళ్లకు కట్టారు. స్వర్ణకారులు, వడ్రంగులు, కంసాలి, చేనేతలు తదితర వృత్తుల్లో ఉండే మౌలిక విషయాలన్నింటినీ పూస గుచ్చినట్టు చూపించారు. పాలు పితికే అంశం నుంచి గోధూళి వేళల్లో పరుగుల వరకు ప్రతి విశేషాన్ని పరిశీలించొచ్చు. అక్కడ కాలం స్తంభించినట్టుగా సందర్శకులు కూడా కళాకారుల సృజనకు వివశులై అలా చూస్తుండి పోతారు. ఇప్పుడు ఉన్న పరుగుల పట్టణ జీవనం, విధ్వంసకర జీవనశైలి, నకిలీ సంతోష ఉత్ప్రేరకాలు ఏ మాత్రం పట్టి వెనక్కు లాగకుండా అక్కడి వాతావరణం ముగ్ధుల్ని చేస్తుంది. బయటి నుంచే వారి జీవనం ఇంత ఆహ్లాదకరంగా, అద్భుతంగా ఉంటే ఆ గృహాల్లోని ఆత్మీయ వాతావరణం తెలియలాంటే ఒక అడుగు ముందుకేసి మూడో మజిలీ చేయాలి. ఒక్కో కుటుంబం ఇంటి లోపలి జీవనాన్ని తలుపులు తెరిచి చూపిస్తుంది. అప్పటి వంట పాత్రలు, దైవ మందిరాలు, వస్తువులు, ఫర్నిచర్, అలంకరణలు ప్రతి చిన్న విషయాన్ని వదలకుండా చూపించే ప్రయత్నం చేశారు. కుటుంబాల్లో ఉండే ఆత్మీయానురాగాలు, తాత మనవళ్ల ఆటలు, భర్తకు ప్రేమగా వడ్డించే భార్య, బామ్మ కబుర్లు, ఆటవిడుపు బొమ్మల రూపంలో చూస్తుంటే అంతా చిత్రంగా తోస్తుంది. ఆచార వ్యవహారాలు, ఆచ్ఛాదనలు, హావభావాలు అన్నింటినీ వ్యక్తం చేసేలా చాలా జాగ్రత్తగా తీర్చిదిద్దారు. సజీవమైన ఓ పల్లెను 3డిలో చిత్రీకరించినట్టు ఉంటుంది. పగలంతా వెలిగిపోయే ఈ పల్లె సాయంత్ర సమయాల్లో, రాత్రుళ్లు నిదురలో ఉంటే ఎలా ఉంటుందనే ఆలోచన కూడా కలగొచ్చు. ఆ అనుభూతిని బహుమతి ఇస్తుంది ఈ మ్యూజియం. లాంతర్లు, నూనె దీపాల వెలుగులో సహజ వాతావరణాన్ని సృష్టించారు. ఎటువంటి విద్యుద్దీకరణ వెలుగులను చొప్పించరు. సమయానికి తగ్గట్టు పల్లెలో వచ్చే మార్పులు స్పష్టంగా గమనించవచ్చు.

✦

కవిత్వం

జీవించడం అంటే ప్రవహించడమే

ఆ కోయిల అడవిలో సంగీతధ్వని
చేస్తోంది
వాగులు వంకలు పొంగి పొర్లి
పోతున్నాయి
జింకలు పరుగులెత్తుతున్నాయి.
దూడలు గుంపులు గుంపులుగా
దుముకులేస్తున్నాయి
ఆకాశ నక్షత్రాలకు వెలుగు లొస్తున్నాయి
తేనెతుట్టెలు ధారగా కురుస్తున్నాయి
మేఘాలు అప్పుడప్పుడే కమ్ముతున్నాయి
చినుకులు నేలను చిత్తడి చేస్తున్నాయి
ఆ అడవిలోని క్రూర మృగాలు తలలు
ఎత్తుతున్నాయి
మాటల్లో మాధుర్యము లేకపోతే
జీవన బంధం చిక్కబడదు సుమా!
ఎందుకో కొందరు!
ఆధిపత్యంతో మాట్లాడతారు!
అధికారం ఆత్మీయ బంధానికి శత్రువు
సుమా!
అవును! ఆ చిలుక ఏమి తింటుంది?
నాలుగు చిగురాకులు మాత్రమే
అడివిని మొత్తాన్ని ఊయలూపుతుంది
మరి
మృదువుగా మాట్లాడిన ఆనందునికి
'ప్రకృతి' పరవశం కాలేదా!
ఆమె ఎందుకో కృత్రిమంగా
మాట్లాడుతోంది
మాటలలో ఆత్మీయత లేనపుడు
ఎండుటాకు పై వర్షం పడినట్లు వుంటుంది
సుమా!
వీరు ఎందుకోసం జీవిస్తున్నారు
సామాజికతను కోల్పోయాక
సామరస్యం ఎక్కడుంది?
ఆ పక్షి సమూహాలు గుంపులు
గుంపులుగా
ఆకాశం పై పయనిస్తున్నాయి
ఆ వెన్న ముద్ద చూడండి!
చేతుల్లో అది శిల్పం అయిపోతుంది!
వీరు కఠినులయ్యేకొద్ది
శిలా ప్రతిమల్లా మనకు కనిపించుట
లేదా?
ఆ జాజిపూల తీగ విరజిమ్మిన పరిమళాలు
ఇంటి మొత్తాన్ని ప్రభాసమానం చేయటం
లేదా!
ఆ కుక్కలను పెంచుతున్నవాడు
మాంసపు కండలు వాటికి మేపుతున్నాడు
పక్షికి వేసే గింజలను కాళ్ళతో
తొక్కుతున్నాడు!
ఆ శిశువు చూడండి! ఆ పాల బుగ్గలు
ఆ చిరునవ్వులు, ఆ గిలక్కాయలోని
రంగులు
అనుభూతి పొందుతున్న దృశ్యం
మనలను కదిలించటం లేదా!
అవును! వారి అహంకారమే
వారు మోడువారడానికి కారణం
చెట్టు నిలువున ఎండినాక చిగురాకులు
మొలుస్తాయా!
మనం సజీవంగ జీవిస్తే
చూపులో పాలపుంతలు సమూహాలు
అవుతాయి!
నడకలో జీవన సంస్కృతి పల్లవిస్తుంది
మనం జింకల తల నిమరగలం
పులుల తల నిమరలేము కదా!
వాళ్ళ ఎందుకు కత్తులు బోనుల్లో
దూకాలని వువ్విళ్ళూరుతున్నారు
ప్రేమ గంధం లేని చోట సువాసన
వెదుకుతున్నారు
అవమానాలు ద్వారాలు తెరుస్తున్న చోటికి
అనాలోచితంగా పరుగిడుతున్నారు
ఆత్మగౌరవంలేని నివేశనం
జీవన వ్యధకు స్థావరం కాదా!
అవును! చిరుగురాకులు, చినుకులు,
మనకేమి నేర్పుతున్నాయి
సున్నితత్వాన్ని కాదా!
నిజమే! ఆ కన్నులు వెలుగులు
కురుస్తున్నాయి
ఆ గుండెల్లో చిరుదివ్వె వుంది
అయినా ఏదో అభద్రత వెంటాడుతుంది
ప్రేమకోసం తపించేవాళ్ళంతా
అంథులౌతున్నారు ఎందుకో?
ఆత్మ విశ్వాసంలేని గమనం
జీవనవ్యథను సృష్టిస్తుంది సుమా!
నిజమే! మళ్ళీ మనం
పునరుత్తేజితుల మవుదాం!
మనలోవున్న కాఠిన్యాన్ని కరిగిద్దాం
మార్పు కోసం అన్ని నిముషాలు
ఎదురు చూస్తున్నాయి
మలుపుకు అన్ని దారులు తెరచి వున్నాయి
జీవించడం అంటే ప్రవహించడమే
జీవించడం అంటే ప్రజ్వలించడమే!

-డా॥ కత్తి పద్మారావు

నవ్వుల్ - పువ్వుల్

పెళ్లి

పెళ్లిళ్ల పేరయ్య: మీ వాడికి ఏం ఉద్యోగం?

సుబ్బారావు: ప్రభుత్వ ఉద్యోగం

పేరయ్య: అబ్బే...ఇంకా ఏదయినా ఉందా

సుబ్బారావు: ఓ ఎకరం ఉల్లి పండే పొలం ఉంది.

పేరయ్య: పెళ్లి గ్యారెంటీ...రేపే పెళ్లి చూపులు.

స్వీట్ ప్యాకెట్

వరుణ్: చీమలను ఎందుకురా ఫాలో అవుతున్నావు?



వాసు : అమ్మ స్వీట్ పాకెట్‌ను దాచిపెట్టేసిందిరా, చీమల బారు వెనకాలే వెళ్తే స్వీట్ ప్యాకెట్ ఎక్కడుందో తెలిసిపోతుంది.

ఫోన్ కాల్

శంభులింగం: ఏరా శంభూ! ఏంట్రా నీ దవడ ఎర్రగా కమిలిపోయింది?

జంబులింగం: (విసుగ్గా) పొద్దున నేను బట్టలు ఇస్త్రీ చేసుకుంటూ ఉండగా ఎవడో ఫోన్ చేశాడ్రా. ఫోన్ అనుకొని ఇస్త్రీ పెట్టె అంటించుకున్నా!

శంభులింగం: అయ్యో! అది సరేరా. మరి రెండో దవడ కూడా ఎందుకు కమిలిపోయింది?

జంబులింగం: దరిద్రుడు ....వాడు మళ్ళీ ఫోను చేశాడ్రా (భోరున ఏడుస్తూ)

చేతి వేలు

పేషెంట్: డాక్టర్ నేనెక్కడ ముట్టుకుంటే అక్కడ నొప్పిగా ఉంటుంది.

డాక్టర్: ఏమంటున్నావ్?

పేషెంట్: అవును డాక్టర్. నేను నా భుజం పట్టుకుంటే అక్కడ నొప్పిగా ఉంటుంది. మోకాలు టచ్ చేస్తే అక్కడా నొప్పిగా ఉంటుంది.

డాక్టర్: ఓకే. నాకిప్పుడు అర్థమైంది. నీ చేతి వేలు విరిగింది.

చెవి నొప్పి

పేషెంట్: చుక్కల మందు పని చెయ్యడం లేదని మూడు రోజుల క్రితం మీ దగ్గరకు వస్తే చుక్కల మందుకు బదులు మాత్రలు వాడమని చెప్పారు కదా..! అవి వాడాక చెవి నొప్పి ఎక్కువైంది డాక్టర్

డాక్టర్: అలా జరగడానికి వీల్లేదే. రోజుకు ఎన్ని మాత్రలు వాడావు...?

పేషెంట్: రెండే సార్. ఈ చెవిలో ఒకటి, ఆ చెవిలో ఒకటి వేసుకున్నా అంతే

పరీక్ష

టీచర్: 'నారు పోసినవాడే నీరు పోస్తాడు' ఇలాంటి సామెత ఇంకోటి చెప్పరా!

విద్యార్థి: పాఠం చెప్పినవాడే పరీక్ష రాయాలి.

బిఎమ్‌డబ్ల్యు కారు

ఒక అబ్బాయి తన గర్ల్‌ఫ్రెండ్‌తో ఇలా చాటింగ్ చేస్తున్నాడు.

అ: హాయ్ బేబీ!

ఆ: హలో స్వీట్ హార్ట్!

అ: ఎక్కడున్నావురా?

ఆ: నేను మా డాడీతో జర్నీలో ఉన్నాను.

అ: ఆహా! ఎక్కడేంటి?

ఆ: మానాన్న నేను బియమ్‌డబ్ల్యూ కార్‌లో షాపింగ్‌కి వెళ్తున్నాం. జ్యూయలరీ కొన్న తరువాత నాన్న నన్ను అక్కడే వదిలి ఆఫీస్‌కి వెళ్ళాక నీకు మెసేజ్ పెడతాను.ఓకే నా!

అ: ఓకే

ఆ : ఇంతకీ నువ్వెక్కడ డార్లింగ్

అ: నేను మన పల్లెవెలుగు బస్సులో నీ వెనకాల రెండో సీటులో ఉన్నాను. నీకు కూడా టిక్కెట్ తీసుకున్నాను. నువ్వు తీసుకోకు ఓకే నా

ఆ:......!!!!

సంగీత సామ్రా

పదేళ్ల ఆ అమ్మాయి పాఠశాల ఆవరణలో ఇసుకలో తోటి పిల్లలతో ఆడుకుంటోంది. ఇంతలో ఎవరో
అంటుకున్న దుమ్ము దులిపి ఎత్తుకుని తీసుకెళ్ళి వేదిక మీద వీణవాదన చేస్తున్న తల్లి పక్కన కూర్చోబెట్ట
తీసుకున్న తల్లి పాడమని చెప్పింది. ఏవో రెండు పాటలు రాగరంజితంగా పాడిందా చిన్నారి. పసి
ప్రావీణ్యతకు అక్కడున్న వారంతా సంభ్రమాశ్చర్యాలతో కరతాళ ధ్వనులు చేసి అభినందించారు.

అయిదు దశాబ్దాల తర్వాత...అది ఓ అంతర్జాతీయ సంగీతోత్సవాల వేదిక. ఎందరో విశ్వఖ్యాతి
నిండి వుంది. ఆ వేదికపై అప్పుడే ఆమె గాత్ర కచేరీ ముగిసింది. అందరి కళ్ళలోనూ తన్మయ భావన
మరో సుప్రసిద్ధ సంగీత సమ్మేళనంగా చెప్పుకొనబడే 'జుబిన్ మెహతా' కచేరీ చేయాలి. ఆయన క
వేదికను అలంకరించి కచేరీ చేస్తారు. వాస్తవానికి ఆయన ప్రపంచంలోని గొప్ప సంగీతకారుల్లో ప్ర
నెక్కడానికి సంకోచిస్తున్నారు. కారణం తన ఒకే ఒక్క స్వరంతో వేల మంది సంగీతాభిమానులను
'ఆమె' ప్రతిభా వ్యుత్పత్తుల ముందు తన వందలాది వాద్యాల సమ్మేళనం ఏ పాటిదిగా నిలుస్తుందని. ఏ
భక్తి వినయాలతో జుబిన్ మెహతా వేదిక దిగిన ఆమె ముందు నిలిచి చేతులు జోడించి ఆశీర్వచనాల
ఈ రెండు సందర్భాల నడుమ చాలా సమయాంతరం కనిపిస్తుంది మనకు కానీ అనితర సాధ్యమైన
పేరుగాంచిన ఎం.ఎస్. సుబ్బులక్ష్మే నాటి అమ్మాయి ఆ తరువాత ఆమె.

ఏడు దశాబ్దాలపాటు తన అద్భుత గానకౌశలంతో కర్ణాటక సంగీతాన్ని జగత్ ప్రసిద్ధం చేసిన ఎం.ఎస్.సుబ్బులక్ష్మి సంగీత స్వర యాత్ర భారతీయ శాస్త్రీయ సంగీత ప్రపంచంలో ఓ సువర్ణాధ్యాయం. ఈ సెప్టెంబర్ 16న ఎం.ఎస్. 99వ జయంతి అంటే శతజయంతి సంవత్సరం మొదలు కానున్నది.

1916 సెప్టెంబర్ 16న మధురైలోని సంగీత కుటుంబంలో జన్మించిన 'సుబ్బులక్ష్మి' అసలు పేరు 'కుంజమ్మ'. అమ్మమ్మ అక్కమ్మాళ్ వయోలిన్ వాద్యకర్త. తల్లి 'వీణాషణ్ముక వడివు' వీణావాదన, తరచూ ఇంట్లో జరిగే సంగీత చర్చలు ఆమెను కళా ప్రపంచంలోకి తీసుకు వచ్చాయి. కుంజమ్మ ఆరో తరగతిలోచిన్న తప్పు చేసిందని ఉపాధ్యాయుడు తీవ్రంగా దండించడంతో బడికెళ్ళడం మానుకొని సంగీతాన్ని సర్వస్వంగా ఎంచుకున్నారామె. ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ వంటి దిగ్గజాల వద్ద శిక్షణ పొందిన ఎమ్మెస్ తన 12వ ఏట తల్లితో కలిసి వేదికనెక్కి పాడినపుడు కర్ణాటక సంగీతాకాశంలో ఓ కొత్త తారక వెలసినట్లయింది.

1932 నాటి ఘటన అది. "మద్రాస్ మ్యూజిక్ అకాడమి' వేదికపై ప్రఖ్యాత అరియక్కుడి రామానుజ అయ్యర్ కచేరీ చేయవలసి ఉంది. కానీ అనుకోని కారణాల వల్ల హాజరు కాలేని ఆయన సభా నిర్వాహకులకు ఓ లేఖ రాస్తూ నా స్థానంలో ఈ ఎమ్మెస్ పాడుతుందని పంపారు. అప్పటికి పదహారేళ్ళ వయస్సున్న ఎమ్మెస్‌ను చూసి సభలోని వారంతా నిరుత్సాహపడ్డారు. "ఈ అమ్మాయి ఏం పాడుతుందని" పరస్పరం గుసగుసలాడుకున్నారు. కానీ ఎమ్మెస్ వేదికనెక్కి కచేరీకి సిద్ధమైంది. తన స్వరంతో కోమల గంధర్వగాన సౌరభాన్ని రవళించేలా పాడింది. ఎదురుగా సంగీత

ప్రపంచాన శివయ్యర్ చెంబై వైద్య నా
ఆసీనులై ఉన్నారు. ఎమ్మెస్ నిర్భయం
అందరి ముఖాల్లోనూ రసానందడోలి
వయస్సులో మ్యూజిక్ అకాడమీ వేది
పాడి అందరి ప్రశంసలు అందుకున్న
పొగడ్తలే "అమ్మడూ నీకంఠంలో వీణ
అని హాజరైన వారు ఆశీర్వదించారు.

ఎమ్మెస్ జీవితంలో సాధించిన
పురుషుడున్నాడు. అతనే త్యాగరాజన్
స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొంటూ కా
భారతి గేయాలు పాడుతూ ప్రజలను

గాంధీ మెచ్చిన గాత్రం

గాంధీజీ హత్యకు కొన్ని నెలల ముందు ఆయన నుండి సదాశివంకి ఓ కబురు వచ్చింది. అదేమిటంటే ఎమ్మెస్ నోట "హరి తుమ్ హారో" పాటను వినాలని ఉందని. అయితే ఆ పాట ఆమెకు రాదని తిరుగు సమాచారం పంపగా, గాంధీజీ "ఈ పాట ఎమ్మెస్ నోట మాటల్లో చదివినా చాలు. ఆమె పాడాలని" మళ్ళీ కబురు పంపారు. ఆయన కోరిక మేరకు ప్రత్యేకంగా పాడి చేసిన రికార్డును పంపారు. సరిగ్గా ఆ రోజు 1947, అక్టోబర్ 2, అలా ఆ పాట గాంధీకి జన్మదిన కానుకైంది. ఆ తరువాత 1948 జనవరిలో గాంధీజీ మరణ వార్త ప్రసారం చేసిన ఆకాశవాణి వారు వెంటనే ఎమ్మెస్ ఆయన కోసం గానం చేసిన "హరి తుమ్ హారో" ప్రసారం చేశారు. ఇది విన్న సుబ్బులక్ష్మి స్పృహ తప్పి పడిపోయారు. నాటి ప్రధాని నెహ్రూ ఎం.ఎస్. పాట విన్న తరువాత "ఈ సంగీత సామ్రాజ్ఞి ముందు నేనెంత. నేనొక మామూలు ప్రధాన మంత్రిని మాత్రమే" అన్నారు. ఆమె నటించిన 'మీరా' చిత్రం చూసిన సరోజినీ నాయుడు తన నైటింగేల్ బిరుదును ఈమెకు ఇచ్చేశానన్నారు. "తప్పిపోయిన నా ఆత్మను తిరిగి కనుగొన్నాను." అని పండిత గోవిందవలభ్ పంత్ ప్రశంసించారు. ఉస్తాద్ బడే గులాం అలీఖాన్ ఎం.ఎస్.గానం విని "బేటీ ఖూబ్ ఖావో ఖూబ్ గావో" అని అభినందించారు. ఆమెకే గురువైన సెమ్మంగుడి వారైతే ఓ సందర్భంలో "ఈమెను పొగిడేందుకు నా వద్ద మాటలు లేవ"న్నారు. తన కర్ణాటక సంగీతమే గొప్పదనుకోకుండా ఆమె నారాయణరావు వ్యాస్ వద్ద హిందుస్థానీ సంగీతాన్ని, సిద్ధేశ్వరీదేవి వద్ద 'టప్పా టుమ్రీ', దిలీప్‌రాయ్ వద్ద రబీంద్ర సంగీతాన్ని భక్తి సంగీతాన్ని నేర్చుకున్నారు. వైవిధ్యాలున్న ఎన్నో సంగీత బాణీలను అవగతం చేసుకోవడం వల్ల పండిత పామరులను సమాంతరంగా అలరిస్తూ ప్రపంచవ్యాప్తంగా కచేరీలు చేసారామె.

...ప్చి బట్టలకు చేతులకు
...ర్చారు. ఆ పాపను దగ్గరగా
...యసులోనే పాప గాన

...ంచిన సంగీతజ్ఞులతో
...నబడింది. ఆమె తర్వాత
...ం 150 వాయిద్యాలతో
...ద్దులు. కానీ ఆ రోజు వేదిక
...వశ్యంలో తేలియాడించిన
...మైతేనేం అనే భావనతో
...ందుకుని వేదిక నెక్కారు.
...త్ర సంగీత సామ్రాజ్ఞిగా

...ధ భాగవతారు వంటి వారు
...గా తన కచేరీని ముగించింది.
...క ఊగిసలాడింది. అంత చిన్న
...కపై పాడే అవకాశం రావడం,
... వారు అరుదు. అందరి నోటా
...తంత్రులు మోగుతున్నాయి"

...జయాల వెనుక ఒక
... సదాశివం. 1930ల్లో
...ంగ్రెస్ వలంటీర్‌గా సుబ్రహ్మణ్య
... చైతన్యం చేసిన ఆయన

జర్నలిస్ట్‌గా పని చేస్తూ ఎం.ఎస్. జీవితంలోకి ప్రవేశించి ఆమె బంగారు భవిష్యత్‌ను నిర్వహించిన పాత్ర గణనీయమైనది. 1940లో వీరి వివాహం జరిగింది. గాంధీ, నెహ్రూ, శాస్త్రి, రాజాజీ, ఇందిర వంటి వారితో ఈయనకున్న పరిచయాలు ఎమ్మెస్ గానం జాతీయం కావడానికి దోహదపడినవే. ఎమ్మెస్ కచేరీల నిర్వహణలో సదాశివం మార్గదర్శకత్వం కీలకమైంది. ఎక్కడ, ఎప్పుడు కచేరీ చేయాలో, ఏ కీర్తన ఏ క్రమంలో పాడాలో నిర్ణయించేది సదాశివమే.

సుబ్బులక్ష్మి పాడుతుంటే ఆమె వదనంలో ప్రశాంతత, ప్రసన్నత లాస్యం చేస్తుంటాయి. రాగాలాపన, కీర్తన, నెరవు, స్వరకల్పన, ఏదైనా సరే అవి నాద సౌందర్యంతో నిండి ఉంటాయి. కర్ణాటక సంగీతంలో తలమానికమైన పల్లవి ని పాడటంతో తల్లి ఆమెకు ప్రత్యేక శిక్షణ నిప్పించారు. అందుకు ఆమె మృదంగ సంబంధమైన లెక్కలన్నీ తెలుసు. 'పల్లవి' పాడటమంటే పాండిత్య ప్రకర్షతో కూడిన పని. నిర్దిష్టమైన లయజ్ఞానం, ధారణశక్తి, గణితశాస్త్ర సూక్ష్మాలు ఇవన్నీ కలిగి ఉండాలి. ఇవన్నీ ఆమెలో పుష్కలంగా ఉండటం వల్లనే సాధ్యమైనది.

వెండితెరపై....

ఎం.ఎస్. గాన ప్రతిభ సినిమాల్లోనూ భాసించింది. 'సేవాసదన్' (1938), 'శకుంతల'(1940), 'సావిత్రి'(1941), 'మీరా' తమిళ (1944), హిందీ (1947) చిత్రాల్లో నటించారామె. శకుంతలలో ముగ్ధమనోహర మునికన్యగా ఆమె నటన అసామాన్యం. 'సేవాసదన్'లో ఆధునిక యువతిగా నటించారు. 'శకుంతల'లో ఆమె పాడిన పాటలన్నీ జనాదరణ పొందినవే. దక్షిణ భారతంలో ఆమె పాటలు వినపడని ఇల్లులేదు. ఆ రోజుల్లో 'సావిత్రి'లో ఎం.ఎస్. నారదునిగా నటించిన పాడిన సంగతి చెప్పనవసరం లేదు. 'మీరా' చిత్రంలో సాక్షాత్తూ మీరాబాయినే ఆమె ఆవిష్కరించారు. ఆమె సరసన నటించిన వారు మన చిత్తూరు నాగయ్య.

ఏడు దశాబ్దాల కాలంలో తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, హిందీ, మరాఠీ వంటి పది భాషల్లో కలిసి సుబ్బులక్ష్మి చేసిన కచేరీల సంఖ్య రెండు వేలపై చిలుకే ఉంటుంది. వాటిలో స్వలాభం కోసం చేసినవి పాతికశాతం కూడా ఉండవు. మిగతా కచేరీలన్నీ ప్రజా సంక్షేమాన్ని ఆశించి సేకరించే నిధుల కోసం చేసినవే. ఇలా సేకరించిన సొమ్ము రెండు కోట్లపైనే ఉంటుంది. స్వంతంగా సంపాదించినది కూడా దాన ధర్మాలకు, విరాళాలకు వినియోగించారామె.

ఎం.ఎస్. కళాజీవన శిల్పి సదాశివం

సుబ్బులక్ష్మికి సంగీతం తరువాత భర్తే దైవం. ఆయనను భర్తగా పొందే విషయంలో తానెంతో అదృష్టవంతురాలునని ఆమె చెప్పేవారు. తన భర్తను ఎంపిక చేసుకొనే విషయంలో తప్పటడుగు వేసి ఉంటే తన జీవితం దుర్భరమయ్యేదని ఆమె భావించారు. ఆయన తన తోడు నీడగా ఉండటం వల్ల తనకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమైందని ఒక ఇంటర్వ్యూలో చెప్పుకున్నారు. 56 ఏళ్ళపాటు తోడు, నీడగా గురువుగా ముందుండి నడిపించిన సదాశివం 1997లో మరణించారు. భర్త మృతి ఆమెను ఒంటరిగా మిగిల్చింది. వారికి సంతానం లేదు. సదాశివం తొలిభార్యగా సంతానాన్ని ఆమె పెంచారు. సదాశివం మృతి తరువాత ఆమె మళ్ళీ పాడేందుకు తంబూరానైనా తాకలేదు. ఆమె పాడాలని, పాడితే వినాలని దేశవ్యాప్తంగా ఉన్న ఆమె సంగీతాభిమానులు ఆశించారు.

కానీ ఆమె పాడకుండానే 2004 డిసెంబర్ 11న తన జీవనయానాన్ని చాలించారు. భౌతికంగా ఎమ్మెస్ మన మధ్య లేరు. కానీ ఆమె గాత్రం నిరంతరం నేపథ్యగీతంలా సంగీత భారతరత్నంగా నిరంతరం మన తోడై సాగుతూనే ఉంటుంది. వచ్చే ఏడాది జరగనున్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి శతజయంతి ఉత్సవాలను భారతీయ సంగీత సమాజం ఘనంగా జరుపుకోనుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

- హెచ్.రమేష్ బాబు,
94409 25814

కీర్తి కిరీటంలో మైలురాళ్ళు

తన సంగీత యాత్రలో ఆరు దశాబ్దాల పాటు ఎం.ఎస్. అందుకున్న పురస్కారాలు, సత్కారాలు అసంఖ్యాకం. పాతికేళ్ళ వయసు నాటికి ప్రఖ్యాత 'ఇసైవాణి' (1940) అవార్డు అందుకున్నారామె. 'పద్మభూషణ్' బిరుదును 1954లో అందుకున్న ఎమ్మెస్ 1956లో కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డును, రాష్ట్రపతి పతకాన్ని 1967లో రవీంద్రభారతి విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేటును, 1968లో మద్రాసు మ్యూజిక్ అకాడమి "సంగీత కళానిధి" బిరుదుని పొందిన తొలి సంగీత విద్వన్మణి అయ్యారు. ఈ నేపథ్యంలో ఎం.ఎస్. 'ఇసైపెరింజ్ఞర్ (1970), శ్రీ వెంకటేశ్వర వర్సిటీ గౌరవ డాక్టరేటు, 'రామన్ మెగసెసే' అవార్డు, సంగీత నాటక అకాడమి ఫెలోషిప్ (1974) సంగీత సార్వభౌమి, 'పద్మభూషణ్', టిటిడి సప్తగిరి సంగీత విద్వన్మణి బిరుదం (1975) మధ్యప్రదేశ్ వర్సిటీ డాక్టరేటు ఆఫ్ లెటర్ (1980), అంతర్జాతీయ సంగీత సంఘంలో గౌరవ సభ్యత్వం, శాంతినికేతన్ దేశికోత్తమ అవార్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్వాంసురాలిగా నియామకం (1981), మద్రాస్ యూనివర్సిటీ డి.లిట్ (1987) ఇందిరాగాంధీ నేషనల్ చాంబర్ ఆఫ్ ఆర్ట్సుకి ట్రస్టీగా నియామకం, "కాళీదాస్ సమ్మాన్ (1988), ఇందిరాగాంధీ జాతీయ సమైక్యతా అవార్డు (1990), "కోణార్క్ సమ్మాన్" (1991) గుప్తా ఫౌండేషన్ అవార్డు (1996) స్వరాలయ అవార్డు (1997), భారత ప్రభుత్వ అత్యున్నత "భారతరత్న" (1998) "సంగీత సాగర్" అవార్డు (1998) ఐటిసి వారి సంగీత అవార్డు, కేంద్ర ప్రభుత్వ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డులు (2004) ఎమ్మెస్‌ను వరించి తమ గౌరవాన్ని పెంచుకున్నవి.



నాగయ్య కాదు... త్యాగయ్య...

వుప్పల దడియం నాగయ్య! ఈ పేరెవరిదో చెప్పడం కష్టం. చిత్తూరు వి. నాగయ్య అంటే ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రేక్షకులందరూ టక్కున చెప్పే పేరు మన నాగయ్య. మన తెలుగు జాతి గర్వించదగ్గ సకల కళల సమాహారం మూర్తీభవించిన చిత్తూరు వి.నాగయ్య మార్చి 28వ తేదీన 1904 కుప్పంలో రామలింగశర్మ వెంకటలక్ష్మాంబలకు జన్మించాడు. సంగీత సాధన నేపథ్యంగల కుటుంబం గనుక చిన్న తనంలోనే నాగయ్య ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో విరివిరిగా పాల్గొని స్త్రీ పాత్రలు ధరించడం ద్వారా పలువురి మెప్పుని పొందగలిగాడు.

కొంత కాలానికి కుప్పం నుండి తిరుపతికి మకాం మార్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు పిల్లాడి చురుకుదనం, తెలివి తేటలు చూసి పైచదువుల కోసం స్కాలర్‌షిప్ శాంక్షన్ చేశారు. ఆ రోజుల్లోనే డిగ్రీ సాధించగలిగాడు నాగయ్య. డిగ్రీ చేత పుచ్చుకోగానే ఓ ప్రభుత్వ కార్యాలయంలో కొంత కాలం గుమాస్తాగా పని చేశాడు. ఆ ఉద్యోగంలో ఎంతో కాలం ఇమడలేకపోయాడు. స్వతహాగా సాత్వికుడు. పదిమందికి ఆదర్శంగా వుండాలనుకొనే మనస్తత్వం గలవాడు. దేశభక్తుడు. అతని మీద గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ ప్రభావం పడింది. దండి సత్యాగ్రహం సమయంలో గాంధీజీ పిలుపు అందుకొని సత్యాగ్రహ సమరంలో పాల్గొని జైలు పాలయ్యాడు. తిరిగి వచ్చిన తర్వాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్థాపక సంపాదకుడిగా వ్యవహరిస్తున్న ఆంధ్ర పత్రిక కోసం జర్నలిస్టుగా పనిచేస్తూ దేశ ప్రజలను ఉత్తేజపరిచే రచనలు చేశాడు.

బాల్యంలోనే శృతి శుద్ధంగా పాడటం అలవాటు చేసుకున్న నాగయ్య కర్ణాటక సంగీతంలోనూ కావలసినంత పరిచయం వుండటం వలన అప్పట్లో గ్రామఫోన్ రికార్డులకు విశేషమైన ప్రాచుర్యం వుండటం వలన 'హచిన్స్' కంపెనీలో పాటలు పాడటం కోసం కొంత సమయం కేటాయించాడు. స్వరాజ్య సాధన కోసం అప్పట్లో కాంగ్రెస్ మహాసభలు జరుగుతుండేవి. యస్. శ్రీనివాస్ అయ్యంగార్‌తో కలిసి కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యి దేశభక్తి పూరితమైన పాటలతో పోరాట యోధుల్ని ఉత్తేజపరుస్తూ గాంధీజీకి ప్రీతిపాత్రుడయ్యాడు. అయినా నాగయ్యలో వున్న కళాతృష్ణ నానాటికీ పెరిగింది.

చిత్తూరులో రామవిలాస సభ అనే సాంస్కృతిక సంస్థ వుండేది. ఆ సంస్థకి ఆ రోజుల్లో దేశ వ్యాప్తంగా గొప్ప పేరుండేది. ఆ సంస్థలో సారంగధర విశ్వామిత్ర, చిత్ర నిలయం, సతీ సావిత్రి, బృహన్నల రామదాసు, త్యాగయ్య పోతన, వేమన వంటి మహోన్నతమైన పాత్రల్ని పోషించాడు. సారంగధర నాటకంలోని చిత్రాంగి పాత్రకుగాను ఆ రోజుల్లో బంగారు పతకాన్ని బహుమతిగా పొందాడు.

సంసార జీవితం

సంసార జీవితంలో నాగయ్య ఎదుర్కొన్న ఆటుపోట్లు పగవారికి కూడా రాకూడదని ఆయన మాటల్లోనే చెప్పుకోవచ్చు.. మొదట్లో విజయ లక్ష్మిని పెళ్లి చేసుకున్నాడు. అనతి కాలంలోనే ఒక ఆడబిడ్డకు జన్మనిస్తూ ఆమె మరణించింది. ఆ



తరువాత 'గిరిజ' ను వివాహమాడాడు. ఆమె కూడా ఎనిమిది మాసాల గర్భిణిగా ఉండగా చనిపోయింది. ఈ ప్రభావం ఆయన మీద పడింది. కొంత కాలం అరుణాచలంలో రమణా శ్రమంలో తలదాచుకున్నాడు. ఈ సమయంలోనే నాగయ్యకు ఏది శాశ్వతమైన సంపద? జనన మరణాల మధ్య మనిషి జీవన యానం ఇత్యాది అంశాల మీద తేట తెల్లమైన అవగాహన ఏర్పడింది. బహుశా అందుకేనేమో స్వార్థం, లాభం, మోహం లేకుండా జీవితాంతం బతకగలిగాడు.

సినీ జీవితం

చెన్నైలో చెన్నపురి ఆంధ్ర మహాసభ గొప్ప సాంస్కృతిక వికాస సంస్థ. నాగయ్య ఆ సంస్థలో చేరాడు. అక్కడే బొమ్మారెడ్డి నరసింహారెడ్డి తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో ఇద్దరి మధ్య సయోధ్య కుదిరింది. జీవితాంతం కాపాడుకోగల స్నేహమనిపించింది. ఇద్దరూ ఒకరి స్నేహం కోసం మరొకరు పరితపించేవారు. బి.యస్. రెడ్డి హెచ్.ఎమ్ రెడ్డి ఇద్దరూ తొలి రోజుల్లో రోహిణీ సంస్థ స్థాపించారు. గృహలక్ష్మి (1938) చిత్రంలో కన్నాంబ సోదరుడి పాత్రలో ప్రముఖంగా నటించి మంచి మార్కులే సాధించాడు. తర్వాత వాహినీవారి వందేమాతరం, సుమంగళి, దేవత, భక్త పోతన, స్వర్గ సీమ, త్యాగయ్య, వేమన ఇత్యాది కళా ఖండాల్లో నటించి మొట్ట మొదటిసారిగా వెండితెర మీద కథానాయకుడు అనే పదానికి కొత్త అందం, భాష్యం చెప్పాడు. వేమన చిత్రంలో పతాక సన్నివేశంలో నటిస్తుండగా యూనిట్ అందరూ ప్రతిమల్లా నిలబడి పోయారు. అందరూ చేతులెత్తి నమస్కారం చేస్తూ వలవలా కన్నీరు కార్చారు. ఈ విషయాన్ని చెన్నై పానగల్ పార్కులో నాగయ్య విగ్రహవిష్కరణ సందర్భంలో ఆ చిత్రానికి సహ దర్శకుడిగా పనిచేసిన ప్రముఖ పాత్రికేయుడు ఇంటూరి వెంకటేశ్వరరావు చెమర్చిన కళ్లతో చెప్పాడు. ఆ చిత్రంలో ఆటా,పాటా మాటా అనితర సాధ్యం. ముఖ్యంగా వేమన సిద్ధిత్వం పొందే సమయంలో తల్లిదండ్రుల్లాంటి అన్న వదినలకు అచేతనంగా నమస్కరిస్తూ అభిరాముడ్ని అక్కున చేర్చుకోవడం ఇప్పటికి మరచిపోలేని దృశ్యం. ఆ చిత్రాన్ని చూసి విదేశీయులు సైతం ప్రభావితులయ్యారు.



'వేమన'గా

ఎల్లలు దాటిన ప్రతిభ

తన స్టార్‌డమ్‌ని నిలబెట్టుకోవడానికి ఎవరితోనూ పోటీ పడలేదు. ఎవరూ నాగయ్యగారి జోలికి వచ్చేవారు కాదు. మంచి చదువరి, దర్శకుడు, రచయిత, విమర్శకుడు, అత్యుత్తమ గాయకుడు... పైగా నవరసాలూ అవలీలగా పోషించగల దిట్ట... నిజానికి ఆ రోజుల్లో వై.వి.రావు, సి.హెచ్. నారాయణ రావు, సి.యస్. ఆర్ ఆంజనేయులు, రఘు రామయ్య, కోన ప్రభాకర్ రావు, కె.యస్. ప్రకాశరావు, యస్.వి. ప్రసాద్ లాంటి బహుముఖ ప్రజ్ఞావంతులైన హీరోలున్నప్పటికి నాగయ్య సామ్రాజ్యం అప్పటికే ఎల్లలు దాటింది. సెట్స్‌లో ఎవరు బాగా నటించినా ప్రోత్సహించేవాడు. తెలుగులో రెండు వందల చిత్రాలు తదితర భాషల్లో నూటా అరవై చిత్రాలు నటించాడు. తను నటించిన రామదాసు చిత్రానికిగాను జాతీయ ఉత్తమ నటుడి పురస్కారం అందుకున్నాడు. (1964) ఇదే చిత్రానికి ఉత్తమ చలన చిత్రంగా ఎంపికయ్యింది. 1965లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. తిరువాన్నూర్ మహారాజు వారు 'అభినవ త్యాగయ్య' అవార్డుతో సత్కరించాడు. ఇంకా గజారోహిణి కనకాభిషేకలూ లెక్కలేనన్ని బహుమనాలు... మామూలే!

అజరామర చిత్రాలు

విశ్వమోహిని, దేవత, భాగ్యలక్ష్మి, చెంచు లక్ష్మి, స్వర్గసీమ, మన దేశం, బీదల పాట్లు, గుమస్తా, నా ఇల్లు, సంగం, మా గోపి, అనార్కలి, భక్త మార్కండేయ, ముద్దు బిడ్డ, నాగ పంచమి, తెనాలి రామకృష్ణుడు, పాండురంగ మహత్యం, సతీ సావిత్రి, బండ రాముడు, జయభేరి, శాంతి నివాసం, సిరిసంపదలు, అనురాగం, లక్షాధికారి, లవకుశ, ఆత్మబలం, తోడు-నీడ, అమర శిల్పి జక్కన్న, బొబ్బిలి యుద్ధం, గుడిగంటలు,



'నవ జీవనం'లో కన్నాంబతో.

'వేమన'లో.

వీరాభిమన్యు ఆస్తి పరులు, పరమానందయ్య శిష్యుల కథ, పూల రంగడు, సంపూర్ణ రామయణం, ఇద్దరు అమ్మాయిలు, ఇంటి కోడలులో...నాగయ్య నటన గురించి ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు.

జీవితంలో సుడిగుండాలు

నటుడిగా నాగయ్య అనుభవించిన వైభవం ఎవరూ అనుభవించలేదు. ఎవరు ఏ ఆపదలో ఉన్నా చేతికి అందినంత డబ్బిచ్చి సాగనంపేవాడు. అందర్ని తేలిగ్గానే నమ్మేవాడు. ఈ బొందులో ప్రాణమే శాశ్వతం కానప్పుడు ఈ సంపద శాశ్వతమా! ఈ శరీరం శాశ్వతమా? తనని తానే విమర్శించుకొనేవాడు. ముగ్గురు భార్యల్ని పెళ్లి చేసుకున్నా అవసాన కాలంలో కన్నీళ్ళతో కాలం గడపడం.. మృత్యువు రాక కోసం ఆహ్వానం పలకడం... మిత్రులు లింగమూర్తి, కమలాకర్ ఇంటూరి వార్లను కడదాకా కలవరించడం ఒక్క నాగయ్యకే చెల్లింది. చివరి రోజుల్లో మూడు నాలుగు వేలకు కూడా నటించి ఆ వచ్చిన డబ్బుని అక్కడికక్కడే కష్టాల్లో కన్నీరు పెట్టుకున్న వారికిచ్చి దారి ఖర్చులకు లేకపోతే బస్సుల్లో ప్రయాణం చేసిన రోజులున్నాయి. కష్టాల్ని కనకాభిషేకంలా అనుభవించడం నాగయ్యకే చెల్లింది.

ఇమంది రామారావు
9010133844

వింత లోకం

తప్ప తాగి ...గుర్రాల రేస్

గ్వాటెమాలా దీవిలో అదో బుల్లి గ్రామం. టోడోస్ సాంతోస్ అనే పట్టణంలో వుందా ఊరు. స్థానికులను మయన్లని పిలుస్తారు. అక్కడ ప్రతి నవంబర్ ఒకటవ తేదీన ఓ వింత రేస్ జరుగుతుంది. అక్టోబర్ 31వ తేదీ రాత్రంతా స్థానికంగా లభించే మద్యపానం (క్వెట్జాలెట్కా) ఫుల్లుగా కొట్టేసి ... ఆ మత్తులో జోగుతూ... రేస్‌లో పాల్గొంటారు. మగవాళ్లు మాత్రమే. ఆడవాళ్లు, పిల్లలకు అనుమతి లేదు. తాగిన వాళ్లు ఊరు ఈ చివరి నుంచి ఆ చివరికి వెళ్లాలి. ఈ రేస్‌కు సంబంధించి ఎలాంటి నియమనిబంధనలు వుండవు. ఏడు గంటల పాటు జరిగే ఈ రేస్‌లో ఎవరు ఎంతసేపైనా పాల్గొనవచ్చు. మరింత మందిని ఆకట్టుకొని రేస్‌లో పాల్గొనేలా చేయడానికి గంటల తరబడి అలా గుర్రాలపై స్వారీ చేస్తూనే వుంటారు. మరీ మత్తు ఎక్కువైతే గుర్రాలమీద వాలిపోయి ... కిందపడిపోతుంటారు. దెబ్బలు తగలడం మామూలే. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతుంటాయి. విజేతలకు మాంచి ఆరోగ్యవంతంగా వున్న కోడిని బహూకరిస్తారు. కాకపోతే ఇక్కడ లాభపడేది ఎవరయ్యా అంటే... గుర్రాల యజమానులు. అశ్వాలను అద్దెకు ఇవ్వడం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించు కుంటారు. ఇంతకీ తాగి రేస్‌లో పాల్గొనే సంప్రదాయం ఎందుకొచ్చిందబ్బా...అంటే... పెద్ద కథే వుంది. పదిహేడవ శతాబ్దం నాటికి వెళ్లాలి. అప్పుడు మయన్ల మీద స్పానిష్‌వారు విజయం సాధించినప్పుడు ఒక నిబంధన పెట్టారు. అదేమంటే మయన్లు గుర్రాల స్వారీ చేయకూడదని. అది నచ్చని మయన్లు పంతం కొద్దీ తాగి గుర్రాలను నడపసాగారు. అది చివరికి ఇలా రేస్‌లా మారిపోయిందన్నమాట. అయితే ఇక్కడో విషయం తప్పక ప్రస్తావించు కోవాలి. ఆ ఊళ్లో ఆ ఒక్కరోజు మినహా మరెప్పుడూ మందు ముట్టరట. అది వారి సంప్రదాయం!

వారెవా! వాచ్‌మెన్ ఆర్ట్!

ఈ రష్యన్ తాతది తొమ్మిది పదుల వయసు. వాలరే ఖార్మోవ్ ఆయన పేరు. ప్రస్తుతానికి ఓ రష్యన్ స్కూల్లో వాచ్‌మెన్. ఎందుకో ఆయనకా స్కూలు అలా వుండడం నచ్చలా. పిల్లలు ఎక్కువగా గడిపే స్కూలు అలా బోసిగా వుండడం చూడలేకపోయాడు. వేసవి సెలవుల్లో తనకెంతో ఇష్టమైన కుంచెను బయటికి తీసి తన పనితనాన్ని బైటపెట్టుకున్నాడు. మూడు నెలల సెలవులు పూర్తయ్యేసరికి ప్రతి తరగతి గోడా అందమైన కళాఖండంగా మారిపోయింది. మనసుకు నచ్చిన, చిన్నారులు మెచ్చే ప్రకృతి దృశ్యాలకు గోడలను కాన్వాసులుగా చేసేశాడు. అంతటి ప్రతిభ ఆయనకెక్కడిదబ్బా...అని స్కూలు యాజమాన్యం ఒకటే ఆశ్చర్యపోయిందట. అసలు విషయమే మంటే ... ఆ తాత గతంలో డ్రాయింగ్ మాష్టారిగా పని చేశాడు. రిటైర్ అయ్యాక ఆయనకు చిత్రకళ పట్ల వున్న అభిమానం అంతకంత అయ్యిందే కానీ తరగలేదు. దాని ఫలితంగానే ఇప్పుడా స్కూలు అందమైన ఆర్ట్ గ్యాలరీలా మెరిసిపోతోంది. ఇంకేముంది! సెలవుల అనంతరం అయిష్టంగా స్కూల్లో అడుగెట్టిన విద్యార్థులు ఆనందంతో గెంతేయరూ!

సూర్యుణ్ణి చూస్తూ సన్నబడాలని ...

సన్నగా నాజూగ్గా సన్నజాజి తీగల్లా కనిపించాలని ఆశపడని అమ్మాయిలుంటారా! ఊహూ. చైనా కూడా ఇందుకు మినహా యింపేమీ కాదు. అక్కడి 'సామ్ కా' గ్రామ యువతులు సన్నబడేందుకు ఓ వింత ప్రయోగం చేస్తున్నారు. సూర్యోదయవేళలో కానీ, సూర్యాస్తమయ సమయంలో కానీ ... స్థానిక బీచ్‌కెళ్లి ... చెప్పులు విడిచేసి...ఓ అర్ధగంటసేపు భానుణ్ణి చూస్తూ నిలబడుతున్నారు. అలా నిలబడడమే కాక. ఒకవేళ మరీ చూడలేకపోతే చలువ కళ్లద్దాలు పెట్టుకోవడమో, గంతలు కట్టుకోవడమో చేస్తున్నారు. తిండి తగ్గించి తినడం...లేదా పూర్తిగా తినకుండా వుండడం కూడా చేస్తున్నారు. అలా ఎండలో వుంటే సన్నబడతామని ఆశపడుతున్నారు. అయితే దీన్ని అనాలోచిత చర్యగా వైద్యులు భావిస్తున్నారు. అయితే గతంలో 'అన్నా గట్' అనే స్విస్ మహిళ సూర్యరశ్మి మాత్రమే తీసుకుంటూ పూర్తిగా ఆహారం మానివేసి ప్రాణాలే పోగొట్టుకున్న ఘటనను మర్చిపోకూడదీ అమ్మాయిలు.

ఊరందరికి కుంగ్‌ఫూ తెల్సు...

పగలు... ప్రతీకారాలతో... రగిలిపోయే గ్రామం కాదది. కానీ, నిత్యం వీధి పోరాటాలు జరుగుతూనే ఉంటాయి. పొలం పనుల్లో పడినవారు ఒక్కసారిగా యుద్ధానికి దిగుతారు. పిల్లా లేదు పెద్దా లేదు. అందరూ కుంగ్ ఫూతో హడలెత్తిస్తారు. ఇదంతా శిక్షణలో భాగమే. ఊరు ఊరంతా కుంగ్ ఫూ కళాకారులున్న చైనా గ్రామం గాంగ్సీ డాంగ్ అది.

మధ్య చైనా ప్రాంతంలో తియాంజు పర్వతాల్లో దట్టమైన అడవి మాటున దాక్కున్న ఓ చిన్న గ్రామం గాంగ్సీ డాంగ్. భూమిపై ఉన్న స్వర్గసీమలా కనిపించే ప్రకృతితో చాలా ప్రశాంతంగా కనిపించే ఈ గ్రామం నిత్యం కుంగ్‌ఫూ కళాకారుల శిక్షణ ధ్వనులతో మార్మోగిపోతూ ఉంటుంది. మబ్బుల్ని తాకే కొండ గట్టుల్లో, పరవళ్లు తొక్కే వాగు మెలికల్లో, పచ్చని పంట పొలాల మధ్యన, వదులైన రాతి గోడల మీద కుంగ్ ఫూ విన్యాసాలు చేస్తూ కనిపిస్తారు గ్రామస్తులు. పనుల్లో విరామం దొరికితే సాధన చేస్తూ సేద తీరుతుంటారు. సూర్యుడు పలకరించక మునుపే నిద్ర లేచే ఆ గ్రామం తెల్లారక ముందే సాధన మొదలెట్టేస్తుంది. వృద్ధులు కూడా కర్ర పట్టి గుండంలో అడుగుపెట్టేస్తారు. వారిని అనుసరిస్తూ పిల్లలు సాము చేస్తుంటారు. కుంగ్‌ఫూను అమితంగా ప్రేమించే ఈ గ్రామస్తుల జీవన శైలిని దాని సాధన లేకుండా చూడలేం. మిగతా ప్రపంచపు ఆధునికత సోకకుండా ప్రాచీన జీవన విధానాన్నే అవలంబిస్తున్నారు. పాత సంప్రదాయాలు, పద్ధతులకు పెద్ద పీట వేసే ఈ గ్రామం సౌకర్యాలు, సదుపాయాల లెక్కన వెనుకబడి ఉన్నట్టు కనిపించినా అవి అక్కరలేకుండానే చాలా సంతోషంగా, ప్రశాంతంగా కనిపిస్తుంది. వారి ఉత్తమ జీవనాన్ని ఏ అధునాతన సౌకర్యం కొనలేదు. ఎన్నో తరాలుగా ఈ జీవన విధానాన్ని కొనసాగిస్తూ కుంగ్‌ఫూను శ్వాసగా చేసుకున్న ఆ గ్రామం ప్రపంచ గుర్తింపును పొందింది.

గాంగ్సీలో మొత్తం 123 కుటుంబాలు ఉన్నాయి. ఒక్కో కుటుంబానిది ఒక్కో శైలి కుంగ్ ఫూ. దినచర్యలో భాగంగా వాడే వస్తువులే వారి ఆయుధాలు. వట్టి చేతులతో పోరాడే వారు కొందరుంటే, పొదులు తీసే పరికరాలను ఆయుధాలుగా మార్చుకునేవారు కొందరు. కొన్ని తరాలుగా వారి వారి టెక్నిక్‌లను అభివృద్ధి చేస్తూ పటిష్టమైన యుద్ధ కళను కాపాడుకుంటున్న గ్రామస్తులు సాధన కోసం ఎంత దూరమన్నా వెళతారు. అడవి, కొండలు, గుహలు, లోయలు, కాలువలు, పొలాలు ప్రతి చోట ఎదురయ్యే సవాళ్లతోనే ప్రాక్టీస్ చేస్తారు. ఒంటరిగా తమదైన శైలిలో సాధన చేస్తూనే మరో శైలి వారిపై పైచేయి సాధించేందుకు పోరాటానికి కాలు దువ్వుతారు. ఇవన్నీ స్నేహపూర్వక పందేలే అయినా పోరాటం మాత్రం యుద్ధాన్ని తలపిస్తుంది. ఏ కుటుంబానికి మరో కుటుంబంతో అసలు వైరమనేదే కనిపించదు. గ్రామం మొత్తం ఓ కుటుంబంగా కుంగ్‌ఫూ అభివృద్ధికి తోడ్పడుతోంది. చైనాలో కనిపించే 56 సాంప్రదాయక జాతుల్లో ఈ గ్రామం వారిది ఒకటి. కొన్ని కుంగ్ ఫూ శైలులు ఈ గ్రామంలోనే చూడగలం. కుంగ్‌ఫూనే గ్రామ చిహ్నంగా గుర్తింపు తెచ్చుకున్న ఈ గ్రామంలో ఈ యుద్ధ కళ సాధన నేపథ్యానికి రెండు కథలు ప్రచారంలో ఉన్నాయి. చుట్టూ అడవి విస్తరించిన ఈ గ్రామంలో ఒకప్పుడు అడవి మృగాల బెడద ఎక్కువగా ఉండేది. పెంపుడు జంతువులు, పాడి పశువులపై దాడి చేసి తీవ్ర నష్టాన్ని చేసేవి. ఒక్కోసారి గ్రామస్తులు కూడా వాటి బారిన పడేవారు. వీటిని ఎదుర్కోవడానికి గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి ఓ యువకుణ్ని ఎన్నుకుని వారికి కుంగ్‌ఫూలో శిక్షణనిప్పించారు. వారు గ్రామ రక్షక దళంగా మారి మృగాలను తరిమికొట్టేవారు. ఒక్కో కుటుంబం ఒక్కో శైలిని ఎంచుకుని దానికి తగ్గట్టుగా శిక్షణ తీసుకునేది. వారి వారి ప్రాధామ్యాల ప్రకారం డ్రాగన్, చిరుత, పులి, సర్పం వంటి ప్రాణులను పోలే కదలికలతో శైలుల్ని సాధన చేసేవారు. పూర్తిగా శిక్షణ పొందిన యువకులు తమ కుటుంబాలకు వాటిని నేర్పి సంసిద్ధుల్ని చేసేవారు. ముందు తరాలకు అందించారు. ఇలా మొత్తం గ్రామం కుంగ్ ఫూను నేర్చుకుంది. ప్రచారంలో ఉన్న మరో నేపథ్యమేమిటంటే తొలుత ఇక్కడ నివాసాలు ఏర్పాటుచేసుకున్నపుడు పక్క గ్రామాల వారి నుంచి దాడులు ఎదురయ్యేవి. దోపిడీలు అధికంగా జరిగేవి. అటవీ ప్రాంతంలో భద్రత లేకుంటే కష్టమనీ ఉద్దేశంతో ఇద్దరు కుంగ్ ఫూ మాస్టార్లను పిలిపించి గ్రామమంతా శిక్షణ తీసుకుంది. ఆ తర్వాత ఎవరికి వారు తమదంటూ ప్రత్యేక శైలిని అభివృద్ధి చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కొందరు యువకులు ఆ గ్రామాన్ని విడిచి పట్టణాలకు ఉద్యోగాల కోసం వెళుతున్నారు. అయినా కుంగ్ ఫూ సాధనను విస్మరించడంలేదు. ముందు తరాలకు తమ సంప్రదాయాన్ని అందించాలన్న కాంక్షతో మహిళలు కూడా కుంగ్ ఫూను దీక్షలా నేర్చుకుంటున్నారు. ఒక మూలం కోసం సంకల్పించిన ఇలాంటి గ్రామాలు చాలా అరుదు.

✦

షరతు!

దినవాహి సత్యవతి
9790752180

రాష్ట్ర సరిహద్దుల్లోని ఒక గ్రామం. ఒక ఇంటిలో రాత్రి టీవీ ముందు కూర్చుని వార్తలు చూస్తూ భోజనం చేస్తున్నాడు మల్లన్న వార్తల మధ్యలో గ్రామాలకి సంబంధించిన విషయంపై ఒక ప్రకటన వస్తుంటే దీక్షగా చూస్తున్నాడు చెల్లెలు లక్ష్మి పక్కనే కూర్చుని అన్నకి కావలసిన పదార్థాలు వడ్డిస్తూ తాను కూడా టీవీ చూస్తోంది. ఒక పెద్ద గది, ఒక వంటగదితో పాటు కనీస సౌకర్యాలు ఉన్న పాక ఇల్లు మల్లన్నది. ఒక పక్కగా అమ్మమ్మ పడుకుని నిద్రపోతోంది. పండగ రాబోతోందని అమ్మమ్మకి చెల్లెలికి కొత్త చీరలు తెచ్చాడు ఆ వేళ మల్లన్న పట్నం నుంచి.



లక్ష్మికి ఆరేళ్ళ వయసున్నప్పుడు ఒకరోజు పొలానికి ఎరువుల కోసమని పట్నం వెళ్ళి వస్తూ బస్ ప్రమాదంలో మల్లన్న తల్లిదండ్రులు చనిపోయారు. అప్పటిదాకా అప్పుడప్పుడు వచ్చి పోతుండే వరాలమ్మ కూతురు అల్లుడు చనిపోవటంతో మనుషులకి తోడుగా ఇక్కడే ఉండిపోయింది. తల్లిదండ్రులు ఆకస్మాత్తుగా చనిపోవటంతో పద్నాలుగేళ్ళ వయసులోనే మల్లన్న చదువు ఆగిపోవటమే కాకుండా ఇంటి బాధ్యత కూడా మీద పడింది. అప్పటి నుంచి అమ్మమ్మ సలహాలు తీసుకుంటూ పొలాన్ని సాగు చేసుకుంటూ వచ్చే రాబడితో అమ్మమ్మకి, చెల్లికి ఏ కష్టం రానీకుండా చూసుకుంటున్నాడు. అందుకే లక్ష్మికి అన్న అంటే ప్రాణం. అన్న ఏం చేసినా తన మంచికే చేస్తాడని గట్టి నమ్మకం.

భోజనం అయ్యాక పడుకోవడానికి వసారాలోకి వెళుతూ నిద్రపోతున్న అమ్మమ్మని చూసి "ఈ మధ్య అమ్మమ్మకి కొంచెం సుస్తీగా ఉండటంతో అలసిపోయి తొందరగా నిద్రపోతోంది" అనుకుని... ఇంకో పక్క చీర చూసుకుని సంతోషపడుతున్న చెల్లెలిని చూసి 'లక్ష్మికి ఇరవైయేళ్లు నిండుతాయి. మంచి సంబంధం చూసి ఒక అయ్య చేతిలో పెడితే నాకీ బాధ్యత తీరుతుంది. అమ్మమ్మ కూడా కొంచెం కుదుట పడుతుంది" అనుకున్నాడు మనసులో మల్లన్న. ఆ ఊళ్ళో అందరికీ తలలో నాలుకలా ఉంటూ "మంచివాడు మా మల్లన్న" అనే పేరు సంపాదించుకున్నాడు. తల్లి తండ్రి లేని పిల్లలని ఆ గ్రామంలో అందరికి లక్ష్మి, మల్లన్న అంటే ఎంతో అభిమానం.

ఒక రోజు ఉదయమే బయలుదేరి పొలం వెళుతుండగా ఆ ఊరి పెద్ద ఒకాయన దారిలో కనిపించి తన ఇంటికి తీసుకెళ్ళి "ఒరె మల్లన్నా పక్క ఊరిలో నాకు తెలిసిన వాళ్ళ ద్వారా లక్ష్మికి మంచి సంబందం వచ్చిందిరా" అని సంబంధం తాలుకూ వివరాలు చెప్పి "లక్ష్మిని చూసుకోవటానికి ఈ శుక్రవారం వస్తామన్నారు. రమ్మని చెప్పమంటావా?" అన్నారు.

"మీకు తెలిసిన వాళ్ళంటే ఇంక నాకేం సందేహం లేదు బాబాయ్. తప్పక రమ్మనండి" అన్నాడు మల్లన్న ఆనందంగా. వెంటనే ఇంటికి వెళ్ళి అమ్మమ్మకి, లక్ష్మికి బాబాయ్ చెప్పిన విషయమంతా వివరించి పొలం వెళ్ళిపోయాడు.

❑ ❑ ❑

మల్లన్నకు బాబాయి చెప్పిన అబ్బాయి పేరు రాజు. రాజుకి తల్లి లేదు. తండ్రి మాత్రమే ఉన్నాడు. ఆయన కొంచెం కోపిష్టి. తన కొడుక్కి ఎన్నో పెద్ద సంబంధాలు వస్తుంటే ఈ సంబంధం తాలూకు అమ్మాయి బుద్ధిమంతురాలని పనిమంతురాలని విని తన కొడుకు నాకు అలాంటి అమ్మాయే కావాలని మంకు పట్టు పట్టడంతో ఆయనకి అంతగా ఇష్టం లేకపోయినా ఒప్పుకున్నాడు.

తండ్రీ కొడుకులిద్దరూ అమ్మాయిని చూడటానికి వచ్చారు. చూడగానే లక్ష్మికి రాజు బాగా నచ్చాడు.

రాజుకి కూడా లక్ష్మి నచ్చేసింది. రాజు తండ్రి ఏమీ అనలేక కొడుకు కోసం "సరే" అన్నాడు. మిగిలిన విషయాలన్నీ మాట్లాడుకోవటానికి బాబాయి ఇంటికి రమ్మని మల్లన్నతో చెప్పి ఆయనతో కలిసి వాళ్ళింటికి వెళ్ళిపోయారు. రాజు వాళ్ళు "లక్ష్మీ! నువ్వెంతో అదృష్టవంతురాలివే" అంటూ "అమ్మమ్మా ! నేను వెళ్ళి వాళ్ళతో అన్నీ మాట్లాడి ఖాయం చేసుకుని వస్తాను. నా కోసం ఎదురు చూడకుండా అన్నం తినేసి పడుకోండి ఇద్దరూ" అని చెప్పి బాబాయి ఇంటికి వెళ్ళాడు మల్లన్న.

చెల్లెలికి సంబంధం ఖాయం చేసుకుని మరో రెండు నెలలో పెళ్లికి ముహూర్తం కూడా పెట్టుకుని పది రోజులయ్యింది. ఒక రోజు ఏదో పని పడి రాజు వాళ్ళు ఉండే ఊరు వెళ్ళాల్సి వచ్చింది మల్లన్నకి. ఆరోజు వెళుతూ వెళుతూ "మా ఇంటికి తప్పక ఒకసారి రా మల్లన్నా" అని రాజు చెప్పటం గుర్తుకు వచ్చి " ఇంకేం అయితే పనిలో పని ఇవాళ కాబోయే బావని వాళ్ళ ఇల్లూ వాకిలి కూడా చూసి వస్తాను" అనుకుని బయలు దేరాడు.

మల్లన్న ఇల్లంతా తిప్పి చూపించాడు. "ఇల్లు చాలా బాగుంది కానీ...... " అని మనసులో అనుకుని కాసేపు కూర్చుని "వెళ్ళొస్తాను బావా" అని చెప్పి బయలుదేరి వచ్చేశాడు.

ఊరు వెళ్ళి వచ్చినప్పటి నుంచి మల్లన్న అదోలా ఉండటం ఇటు లక్ష్మి అటు అమ్మమ్మా కూడా గమనించారు.

అన్నని ఏం జరిగిందని అడగడానికి జంకింది లక్ష్మి. కానీ "ఏమైందిరా మల్లన్నా అలా ఉన్నావు?" అడిగింది అమ్మమ్మ ఉండబట్టలేక ఒకరోజు. అసలు విషయం అమ్మమ్మకి ఎలా చెప్పాలో తెలియలేదు మల్లన్నకి. ఒకవేళ చెప్పినా "పోరా! నీదంతా చాదస్తం. మేమంతా ఇన్నాళ్లూ ఇవేమీ లేకుండానే బతకలేదా ఏమిటి? అని కొట్టిపారేస్తేనో ?" అనుకుని ఇంకేమీ చెప్పకుండా "ఈ సంబంధం లక్ష్మికి వద్దనుకుంటున్నాను అమ్మమ్మా?" అన్నాడు మల్లన్న.
ఏదో వినకూడని విషయం విన్నట్లుగా నిర్ఘాంతపోయారు వాళ్లిద్దరూ.

లక్ష్మి మాత్రం "ఇదేంటి? అన్నీ నిశ్చయమయ్యాక అన్న ఇలా అంటున్నాడేంటి? నిన్న వాళ్ళ ఊరు వెళ్ళొచ్చాడుగా! అక్కడ ఏమైనా గొడవ జరిగిందేమో?" అనుకుంది మనసులోనే. మొదటిసారిగా అన్న పొరపాటు పడుతున్నాడేమో అనిపించింది లక్ష్మికి. రాజుని చూసిన వెంటనే అతనినే తన మనసులో కాబోయే పెనిమిటిగా ఊహించేసుకుంది. దానికి తగ్గట్టే అన్నీ బాగా జరిగిపోయాయి. ఇప్పటిదాకా పెళ్లి ఇంకో నెల రోజుల్లోకి వచ్చేసింది కూడా. అన్న నిర్ణయం లక్ష్మిని కొంత మనస్థాపానికి గురిచేసింది. విషయం తెలిసిన బాబాయ్ "ఖాయం చేసుకున్న పెళ్ళిని కాదంటే ఏం జరుగుతుందో తెలిసి మాట్లాడుతున్నావా మల్లన్నా నువ్వు?" అన్నాడు.

సాధారణంగా చిన్న చిన్న వివాదాలేమైనా వస్తే గ్రామ సభలలో పెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకుంటూ వుంటారు. కానీ పెళ్లి అనేది చిన్న సమస్య కాకపోగా.... రెండు వేర్వేరు గ్రామాలకి సంబంధించిన విషయం. వాళ్ళ పంచాయితీ నియమం ప్రకారం ఒకసారి పెళ్ళి కుదిరిన తరువాత ఏ కారణం చేతైనా అందులో ఒకరు ఆ పెళ్ళి మానుకుంటే ఎందుకు మానుకుంటున్నామో పంచాయితీ పెద్దలందరి ముందు కారణాన్ని తెలియజేయాలి. ఆ కారణం ఎంత వరకు సబబైనదో విచారణ జరుగుతుంది. సరైన కారణం లేకుండా పెళ్లి మానుకుంటే ముందుగా ఎవరైతే పెళ్లి మానుకుంటారో వాళ్ళు అవతలి వాళ్ళకి పెద్ద మొత్తంలో జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ కారణం సరైనదైతే పెళ్లి రద్దు చేయబడుతుంది. కానీ అప్పుడు కూడా ముందుగా పెళ్లి వద్దనుకున్న ఫిర్యాదుదారుడు ఎంతో కొంత మొత్తం అవతలి వారికి జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అందుకే సాధారణంగా పెళ్లి వరకు వచ్చాక ఎంతో బలమైన కారణం ఉంటేగాని ఎవరూ పెళ్లి మానుకునేంత సాహసం చెయ్యరు. అంతేకాకుండా అనవసరంగా పంచాయితీ సమయం వృథా చేసినా కూడా జరిమానా కట్టాల్సి ఉంటుంది. ఇవన్నీ తెలుసు కనుకే మల్లన్న ఎలాంటి చిక్కుల్లో పడకుండా బాబాయ్ అలా హెచ్చరించాడు.

"ఆ ఇంటి పరిస్థితులు చూసాక పెళ్లి తరువాత లక్ష్మి కొన్ని విషయాలలో జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనిపించింది బాబాయ్. అందుకే జరిమానా అయినా కడతాను గాని ఆ ఇంటికి మాత్రం నా చెల్లిని పంపను" అన్నాడు మొండిగా మల్లన్న.

గ్రామ పెద్దలతో సహా అందరూ కూడా "అన్ని విధాల మంచి సంబంధమని ఒకసారి ఆడపిల్ల పెళ్లి కారణం లేకుండా ఆగిపోతే మళ్ళీ ఇంకో సంబంధం రావటం కష్టమని, పంచాయితీ దాకా వెళ్ళటం అంత మంచిది కాదని శతవిధాలా మల్లన్నకి నచ్చ చెప్పాలని చూశారు కానీ మల్లన్న మాత్రం తన పట్టు విడవలేదు.

ఎంత అడిగినా మల్లన్న అసలు పెళ్లి ఎందుకు వద్దంటున్నాడనే విషయం చెప్పమంటే నోరు విప్పటం లేదు సరికదా "నేను ఇక పంచాయితీ పెద్దల ముందరే మాట్లాడేది" అని తేల్చి చెప్పేశాడు.

గ్రామాలలో మాట దాగదు. ఆ నోటా ఈనోటా రాజు వాళ్ళకి కూడా ఈ విషయం తెలిసింది. రాజుకి కూడా మతిపోయినట్లయ్యింది. అసలే కోపదారి. అందులో కొడుకు ఇష్టపడ్డాడని మల్లన్న తమకంటే అంతస్థులో తక్కువైనా ఈ సంబంధం అయిష్టంగానే ఒప్పుకున్న రాజు తండ్రి కూడా విషయం తెలిసి అగ్గిమీద గుగ్గిలం అయిపోయాడు. "ఏమనుకుంటున్నాడు ఆ మల్లన్న? అన్నీ కుదిరి పెళ్లిదాకా వచ్చాక ఇప్పుడేమో మా సంబంధం వద్దంటున్నాడా? ఎంత పొగరు. చెప్తాను వాడి సంగతి" అని పట్టరాని కోపంతో కొడుకు దగ్గిర అరిచేశాడు ఆయన.

రాజుకి కోపం వచ్చినప్పటికీ "నేను మాత్రం లక్ష్మినే చేసుకుంటాను నాన్నా. పంచాయితీకి పిలిచారుగా! వెళదాం. అక్కడ అసలు కారణమేంటో తెలుస్తుందిగా" అన్నాడు తండ్రితో

"మరీ ఇలా సంబంధం వద్దు అనేసి పంచాయితీకి పోకుండా మల్లన్న తనతో అసలు విషయం చెబితే బాగుండేది" అని కొంత బాధగా అనుకున్నాడు రాజు. కానీ తన చెల్లెలి భవిష్యత్తుకి సంబంధించిన విషయం అని తెలిసి పంచాయితీ దాకా వెళ్లడానికి ధైర్యం చేస్తున్నాడంటే ఏదో గట్టి కారణమే అయి ఉంటుంది" అనుకున్నాడు రాజు మళ్ళీ తనలో తానే.

ఆ రోజు పంచాయితి ఇరు పక్షాల వాళ్ళే కాకుండా అసలు సమస్య ఏమిటో, పంచాయితీ తీర్పు ఎలా ఉంటుందో కూడా తెలుసుకుందామనే ఉత్సుకతతో అక్కడ చాలా మంది గుమిగూడారు. పంచాయితిలో మొత్తం అయిదుగురు పెద్దలు ఉన్నారు. మల్లన్నని ఎరిగిన పెద్దలందరూ కూడా మల్లన్న పై కొంచెం కోపంగా ఉన్నారు. "కనీసం మాకైనా మల్లన్న కారణం చెపితే బాగుండేది. పంచాయితీ సమయం వృథా చేసినా కూడా జరిమానా కట్టాల్సి ఉంటుంది. కానీ వీడిని చూస్తుంటే అన్నింటికి తెగించినట్లే ఉన్నాడు" అనుకున్నారు మనసులో.

"మల్లన్న ఇప్పుడు చెప్పు... అసలు ఏం జరిగింది? ఎందుకు ముహూర్తాల దాకా వచ్చి పెళ్లికి కాదంటున్నావు? మీ మధ్యలో ఏమైనా గొడవలు జరిగాయా?" అని అడిగారు పెద్దలు.

"పెద్దలందరూ నన్ను మన్నించాలి. నిజానికి అలాంటిదేమీ లేదు. రాజు వాళ్ళు నన్నెంతో మర్యాదగా చూశారు. కానీ వాళ్ళింటికి వెళ్ళి అక్కడి పరిస్థితులు చూశాకా నా చెల్లెలు లక్ష్మి ఆ ఇంట్లో సౌకర్యంగా ఉండలేదనిపించింది. ఇది లక్ష్మి జీవితాంతం ఉండే సమస్య. ఈ పెళ్లి జరగాలంటే రాజు వాళ్ళు నా "షరతు" ఒకటి వెంటనే అంగీకరించాలి. అప్పుడే నేను ఈ పెళ్లికి ఒప్పుకుంటాను. అంటూ ఆ సమస్య ఏమిటో... తన షరతు ఏమిటో... గ్రామ ప్రజల సమక్షంలో పంచాయితీ ముందు వివరించి చెప్పాడు మల్లన్న.

"ఓస్ ? ఇదా విషయం! ఇంత చిన్న విషయాన్ని ఏదో సమస్యగా చేసి బంగారం లాంటి సంబంధం వదులుకుని చెల్లెలి గొంతు కోస్తున్నాడు వీడు, అదీగాక ఇన్నాళ్లుగా మనమంతా బతకటం లా? పైగా షరతు అట షరతు, సందేహం లేదు. మల్లన్నకి కచ్చితంగా మతిపోయింది" అంటూ అక్కడున్న వాళ్ళందరూ చెవులు కొరుక్కోసాగారు.

రాజు మాత్రం మల్లన్న చెప్పిన దాని గురించే ఆలోచిస్తున్నాడు..."రాజు వాళ్ళ ఇల్లు ఎంతో బాగున్నప్పటికీ అక్కడ ఆడవారికి (మగవారికి కూడా) ఉదయమే కాలకృత్యాలు తీర్చుకోవడానికి కావలసిన కనీస సౌకర్యం అంటే "శౌచాలయం" లేదు.

ఆ ఇంట్లో ఉండే ఇద్దరూ మగవారే కాబట్టి వారికి ఇది ఒక సమస్య అని అనిపించకపోవటంలో ఆశ్చర్యం లేదు. కానీ నా చెల్లెలు లక్ష్మి ఒక ఆడపిల్ల. మరి లక్ష్మి తెల్లారి లేచి కాలకృత్యాలు తీర్చుకోవటం కోసం ఇంటినుంచి బయటికి వెళ్ళాలా? అది ఊహించుకుంటేనే నాకు ఒంట్లోంచి వణుకు వచ్చినట్లయ్యింది. నా చెల్లెలు ఎందుకు జీవితాంతం ఈ విషయంలో ఇబ్బంది పడాలి? "ఇది మనలాంటి ఎన్నో గ్రామాలలో ఎంతో మంది ఆడపిల్లల

ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్య అనే విషయం "ఈ మధ్య తరుచూ టీవీలో చూపించటం నేను చాలా సార్లు గమనించాను. ఇది లక్ష్మి భవిష్యత్తుకి సంబంధించిన ముఖ్యమైన విషయం కాబట్టే పెళ్లికి ముందరే ఈ 'షరతు' పెట్టాల్సి వచ్చింది. అంతేకాకుండా లక్ష్మి భవిష్యత్తుకి సంబంధించిన ముఖ్యమైన విషయం కాబట్టే పెళ్ళికి ముందే ఈ "షరతు" పెట్టాల్సి వచ్చింది. అంతే కాకుండా లక్ష్మి లాంటి మరెంతో మంది అమ్మాయిలకి కూడా న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే కారణం చెప్పమని ఎవరెంత అడిగినా కూడా చెప్పకుండా ఈ విషయాన్ని పెద్దలందరి దృష్టికి తీసుకురావడానికి ఇలా చేశాను" అని చెప్పాడు మల్లన్న..

"అవును. ఇంత ముఖ్యమైన విషయం మల్లన్న పంచాయితీలో చెప్పే దాకా నాకెందుకు తట్టలేదు. ఈ విషయం నా పెళ్లికే సమస్యగా మారుతుందని నేనెప్పుడు అనుకోలేదు. నాకు తల్లి , అక్క చెల్లెళ్ళు లేకపోవటంతో అసలు ఎప్పుడు ఈ విషయం గురించి ఆలోచించాల్సిన అవసరమే రాలేదు. పని జరిగిపోతోంది గదా అని నేనుగానీ నాన్న గానీ అసలు ఈ వైపు ధ్యాసే పెట్టలేదు. ఈ విషయానికి లక్ష్మి పెళ్లికి ముడిపెడుతూ "షరతు" పెట్టాడంటేనే మల్లన్నకి చెల్లెలంటే ఎంత ఇష్టమో, అత్తవారింట్లో ఆమె సుఖంగా సౌకర్యంగా ఉండాలని ఎంత బలంగా కోరకుంటున్నాడో అర్థమవుతుంది. "చెల్లెలి పెళ్లి ఆగిపోతే" అని కూడా భయపడకుండా తన చెల్లెలు లాంటి ఎంతో మంది అమ్మాయిలకి కూడా ఈ విషయంలో న్యాయం జరగాలని కోరుకుని ఇంత సాహసం చేసి మల్లన్న పంచాయితీ దాకా వచ్చాడంటే... మల్లన్న పట్ల రాజుకి ఎంతో గౌరవం పెరిగింది. ఈ విషయంలో ఇంకా తర్కాలు అనవసరం. ఇప్పుడు నేను మాట్లాడే సమయం వచ్చింది" అనుకుంటూ లేచి నిలబడ్డాడు.

రాజు నిలబడటం చూసి "ఏం చేస్తాడో? రాజు వాడికి బాగా బుద్ధొచ్చేలా ఈ సంబంధం వద్దనేస్తాడు" అనుకున్నాడు రాజు తండ్రి. కానీ అలా జరగలేదు.

"పెద్దలందరికి నమస్కారం". మల్లన్న పెట్టిన 'షరతు' కి నేను మనస్ఫూర్తిగా



అంగీకరిస్తున్నాను.

నా పెళ్ళికి వారం రోజుల ముందుగానే రాజు "షరతు" ని పూర్తి చేస్తానని, మా ఇంట్లో కట్టిస్తానని, లక్ష్మికి అన్ని సౌకర్యాలు కలుగచేసి ఏ లోటు రాకుండా చూసుకుంటాననీ మాట ఇస్తున్నాను" అన్నాడు రాజు.

కొడుకు మాటలు విన్న రాజు తండ్రి అవాక్కై చూస్తుండిపోయాడు.

అది విన్న మల్లన్న "రాజు లాంటి పెనిమిటి దొరకడం నిజంగానే లక్ష్మి అదృష్టం" అనుకున్నాడు.

పెద్దలందరు రాజుని అభినందిచారు. అంతే కాకుండా ఈ విషయాన్ని తన చెల్లెలు అనే దృష్టితోనే కాకుండా అలాంటి ఎంతో మంది ఆడపిల్లల సమస్య అని ఆలోచించి ధైర్యం చేసి పంచాయితీ ముందుకు తెచ్చినందుకు మల్లన్న ని కూడా మెచ్చుకుని ముందు ముందు తన గ్రామాలలో తిరిగి ఇలాంటి సమస్య రాకుండా ఆ దిశగా తగిన చర్యలు వెంటనే చేపడతామని అక్కడ ఉన్న గ్రామస్థులందరికి మాట ఇచ్చారు పంచాయితీ పెద్దలు.

అయినప్పటికి తన సమస్యని గ్రామ సభలోనే పెద్దలందరి ముందు చెప్పకుండా "పంచాయితీ" దాకా ఈ విషయం తెచ్చి నియమాలని ఉల్లఘించినందుకు రూ 500/- జరిమానా విధించబడింది మల్లన్నకి .ఇది ముందుగానే ఊహించిన మల్లన్న 'ఫరవాలేదు జరిమానా కట్టాల్సి వస్తున్నప్పటికి చెల్లెలు లక్ష్మితో పాటుగా మరెంతో మందికి ఉపయోగపడే ఒక మంచి విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకుని రాగలిగాను" అనుకున్నాడు తృప్తిగా మల్లన్న.

మొండి ధైర్యంతో "షరతు" పెట్టేశాడే కానీ తన చెల్లెలి భవిష్యత్తు ఏమవుతుందో అని మల్లన్న లోలోపల కొంచెం కలవరపడిన మాట మాత్రం నిజం. కానీ రాజు పెద్ద మనుసుతో ఈ విషయం అర్థం చేసుకుని సహకరించటానికి ఒప్పుకోవటంతో కలవరం తగ్గి మనసు తేలికగా అనిపించింది మల్లన్నకి. రాజుని ఆప్యాయంగా కౌగిలించుకుని ధన్యవాదాలు తెలుపుకున్నాడు మల్లన్న. తన అన్న పెట్టిన "షరతు" రాజు "బేషరతుగా" ఒప్పుకున్నాడని తెలుసుకున్న లక్ష్మికి రాజు పట్ల ఉన్న ప్రేమాభిమానాలు ఇనుమడించాయి. మనసులోనే రాజుకి కృతజ్ఞతలు తెలియజేసుకుంది లక్ష్మి.

✦

నువ్వుల ఉండ్రాళ్లు



కావాల్సిన పదార్థాలు

బియ్యప్పిండి- కప్పు, బెల్లం- కప్పు, నువ్వులు- అరకప్పు, యాలకుల పొడి- అరచెంచా, పాలు- అరకప్పు, ఉప్పు-కొద్దిగా

తయారీ

ముందుగా నువ్వుల్ని దోరగా వేయించుకుని మెత్తగా పొడిచేసి పెట్టుకోవాలి. కప్పు నీటిలో చిటికెడు ఉప్పు వేసి పొయ్యిమీద పెట్టాలి. అవి బాగా మరిగాక సగం బియ్యప్పిండి వేస్తూ గరిటెతో కలుపుతూ ఉండాలి. పిండి ఉడికి దగ్గరగా అయ్యాక దింపేసుకోవాలి. మరో పాత్రలో రెండున్నర కప్పుల నీళ్లు మరిగించి అందులో బెల్లం మరో చిటికెడు ఉప్పు, యాలకుల పొడి ఒకదాని తరువాత మరొకటి వేసుకోవాలి. బెల్లం పూర్తిగా కరగనివ్వాలి ఇంతలో మిగిలిన బియ్యప్పిండిని నీటితో దోశ పిండిలా కలుపుకుని బెల్లం నీటిలో కలుపుతూ వేసేయాలి. అది దగ్గరగా అయ్యేలోగా ముందుగా ఉడికించి పెట్టుకున్న పిండిని చిన్నచిన్న ఉండ్రాళ్లలా చేసుకుని బెల్లం పాకంలో వేసుకోవాలి. ఆ తరువాత పాలు కూడా చేర్చాలి. ఇది దగ్గరగా అయ్యాక నువ్వులపొడి కూడా చేర్చి బాగా కలిపితే సరిపోతుంది. పసందైన నువ్వుల ఉండ్రాళ్లు సిద్ధమైనట్లే.



కుడుములు

కావాల్సిన పదార్థాలు

బియ్యంపిండి-250 గ్రాములు

బెల్లం- 250 గ్రాములు

ఏలకుల పొడి- చిటికెడు

జీడిపప్పు-గుప్పెడు

తయారీ విధానం

బెల్లాన్ని పొడి చేసి కొద్దిగా నీటిని చల్లి అందులో బియ్యప్పిండి, యాలకుల పొడి వేసి చపాతీ పిండిలా గట్టిగా కలుపుకోవాలి. దీనిని చిన్న చిన్న అప్పచ్చుల్లా చేసుకుని జీడిపప్పుతో అలంకరించుకోవాలి. లడ్లు మాదిరిగా కూడా చేసుకోవచ్చు.

పెసర పూర్ణాలు

కావాల్సిన పదార్థాలు

పెసరపప్పు-అరకిలో, బెల్లం- అరకిలో , యాలకుల పొడి-ఒక టీస్పూను, మినపప్పు- ఒక కప్పు, బియ్యం- ఒక కప్పు, ఉప్పు- తగినంత, నూనె- సరిపడా.

తయారీ

ముందురోజు రాత్రి మినపప్పుని, బియ్యాన్ని నానపెట్టుకోవాలి. పొద్దునే వీటిని మెత్తగా రుబ్బి కొద్దిగా ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. మరీ గట్టిగా కాకుండా అలాగని బాగా పలుచగా కాకుండా ఉండాలి. ఈ పిండి తర్వాత పెసరపప్పుని మెత్తగా ఉడికించుకోవాలి. ఇందులో బెల్లం వేసి మరికాసేపు సన్నని మంటపై ఉడికించి దించేయాలి. దీనిపై యాలకులపొడి చల్లి బాగా కలిపి చిన్న ఉండలుగా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పొయ్యిమీద కడాయి పెట్టి సరిపడా నూనె పోసి బాగా కాగాక ఈ ఉండల్ని రుబ్బిన పిండిలో ముంచి నూనెలో వేయాలి. బూరెలు ఎర్రగా వేగాక తీసేయాలి.

సేమ్యా పాయసం

కావాల్సిన పదార్థాలు

సేమ్యాలు- ఒక కప్పు, పాలు- అరలీటరు, సగ్గుబియ్యం- రెండు టేబుల్ స్పూన్లు, పంచదార- రెండు కప్పులు, యాలకుల పొడి- ఒక టీ స్పూన్, జీడిపప్పు- 10, కిస్ మిస్‌లు- ఒక టేబుల్ స్పూన్, నెయ్యి- ఒక టేబుల్ స్పూన్

తయారీ

నేతిలో జీడిపప్పు, కిస్‌మిస్‌లను దోరగా వేయించి తీసేయాలి. అదే కడాయిలో సేమ్యాలను కూడా వేసి మాడిపోకుండా అంచులు బంగారు రంగు వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. కుక్కర్లో మూడు కప్పుల నీరు సగ్గుబియ్యం వేసి ఉడికించాలి. సేమియాలు కూడా జత చేసి మరీ మెత్తగా కాకుండా చూసి పాలను పంచదార వేసి మరో ఏడు నిమిషాలు ఉడికించి దించేయాలి. దించే ముందు యాలకుల పొడి, జీడిపప్పు, కిస్ మిస్‌లను జతచేయాలి.

చుక్కలు కలపండి



బాతుపిల్ల బొమ్మ గీద్దామా

ఆర్టిస్టు అంకుల్ ఈ వారం బాతుపిల్ల బొమ్మ ఎలా వేయాలో నేర్పుతాడంట. మరి ఆలస్యం ఎందుకు ?



పద చక్రం

ఇక్కడ ఇచ్చిన అక్షరాల చక్రాన్ని చూశారుగా. మధ్యలో వున్న 'టి' అక్షరం ఆధారంగా మూడు అక్షరాలతో వచ్చే పదాలను రాయాలి.



బుజ్జి స్టార్

ఈ ఫొటోలో వున్న బాలనటి ఎవరో చెప్పుకోండి. ఇప్పుడు హీరోయిన్ అనుకోండి.

మొత్తం ఎన్ని?

పిల్లలు మీకు ఏనుగు అంటే చాలా ఇష్టం కదా. అయితే మీకో చిన్న పరీక్ష. ఏనుగు బొమ్మలో ఎన్ని జంతువులున్నాయి? వాటి పేర్లు ఏంటో చెప్పండి.



వేరేది

ఈ చిత్రంలో ఐదు జతల పాములు ఉన్నాయి. కాకపోతే ఒక పాము మాత్రం భిన్నంగా, ఒంటరిగా ఉంది. చిటికెలో దాన్ని గుర్తించాలి.



ఏమేం ఉన్నాయి.

ఈ చిత్రంలో ఓ వింత జీవి ఉంది.అందులో మొత్తం రెండు ప్రాణుల శరీర భాగాలున్నాయి.వాటిని గుర్తించండి.





తల్లిని చేరుద్దాం

ఇక్కడ ఉన్న జంతువులు ఇంటి నుంచి ఆహారం కోసం వారి అమ్మను వదిలి బయటకు వెళ్ళాయి. తిరిగి వెళ్ళే ప్రయాణంలో దారి మర్చిపోయాయి. మీరు కాస్త వాటిని తల్లి దగ్గరకు చేరేస్తారా!

మెగా మండూకం

బెక బెక శబ్దం చేసేదెవరూ! ఇంకెవరూ కప్పలే. ఇవి అరచేతిలో ఇమిడిపోతాయి. కానీ ఆఫ్రికా దేశాల్లో గోలియాత్ అనే కప్ప మాత్రం అలా కాదు. దాన్ని రెండు చేతులతో మన శక్తినంతా ఉపయోగించి మరీ పట్టుకోవాలి. అంత పెద్దగా వుంటుంది. 32 సెంటీ మీటర్ల పొడవు, 3.25 కిలోల బరువు పెరుగుతాయి. ఆకుపచ్చ, ఇటుక రాయి రంగు కలగలిసిన రంగులో విచిత్రంగా వుంటుంది. ఎంచక్కా రాళ్ల చాటున దాక్కోవడానికి ఈ రంగులు దానికి చాలా ఉపయోగపడతాయి. ఇవి చిన్న చిన్న కప్పలతో పాటుగా పీతలు, పురుగులు, తాబేళ్లు, పాము పిల్లలను చప్పరించేస్తాయి. దాదాపు 15 సంవత్సరాల పాటు జీవిస్తాయి. మనం పిల్లులు, కుక్కలను పెంచుకున్నట్టే వీటిని కూడా పెంచుకుంటారు కొందరు. అంతేకాదు. జంతు ప్రదర్శన శాలల్లో కూడా వీటికి ప్రత్యేకమైన స్థానం కల్పిస్తారు. వీటిని వేటాడి లొట్టలు వేసుకుంటూ తింటారట. భలే రుచిగా వుంటాయని స్థానికులు చెప్తుంటారు.

అరుదైన పుస్తకం

ఆధునిక సాహిత్యంలో
అధిక్షేప ధోరణులు,
రచయిత: డా॥ రెంటాల
శ్రీ వెంకటేశ్వరరావు,
వెల: రూ. 150/-,
పేజీలు: 220/-,
ప్రతులకు: విశాలాంధ్ర
పబ్లిషింగ్ హౌస్.

తెలుగు సాహిత్యంలో అరుదైన పుస్తకం డా॥ రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు రాసిన "ఆధునిక సాహిత్యంలో అధిక్షేప ధోరణులు". ఇది డాక్టరేట్ పట్టా కోసం 23 ఏళ్ళ క్రితం సమర్పించిన గ్రంథమే అయినా నేటికీ తెలుగు సాహిత్యం పాఠకులకు 'అధిక్షేప' ప్రక్రియ లోతు పాతులను తెలియ జెప్పే పుస్తకం. అధిక్షేపం అంటే వ్యంగ్య ప్రధానమైన రచనలు అనుకోవచ్చు. వ్యంగ్యమే కాదు అధిక్షేపానికీ లోతైన అర్థాలున్నాయంటారు రచయిత. తిట్టు, పరిహాసం, అపహాస్యం, నిరసన, ఈసడింపు తదితరాలన్నీ ఈ అధిక్షేప రచనల్లో భాగమే అంటారు వెంకటేశ్వరరావు. ఈ అధిక్షేప ప్రక్రియ ద్వారా చదువరులకు వేగంగా ఆసక్తికర సమాచారం చేరవేయవచ్చని మనకు తెలిసింది. బహుశా ఈ ప్రక్రియను ఉపయోగించుకొన్న పత్రికలు అరుదు. అన్ని దిన, వార పత్రికలన్నీ ఈ అధిక్షేప శీర్షికను తప్పని సరిగా ఉంచుతున్నాయి. అహం, ధర్మాగ్రహం, సంస్కరణల నుంచి పుట్టే ఈ ఆక్షేపించే ధోరణి తెలుగు సాహిత్యంలో విస్తృతంగా ఉపయోగించటం చూస్తాం. వేమన కాలం నుండి ఇది జరుగుతున్నదే. ఆధునిక కాలంలో కందుకూరి దీనికి ఆద్యుడు. కందుకూరి, పానుగంటి అధిక్షేమ ధోరణులను పోల్చి చక్కటి వివరాలందించారు రచయిత. మొత్తం ఆధునిక తెలుగు సాహిత్య వస్తువును ఐదు రకాల విభాగాలు చేశారు. సాహిత్యం, మతం, రాజకీయం, సంఘం, మానవ మనస్తత్వం. ఈ ఐదు రకాల సందర్భాలలో అధిక్షేప రచనా పద్ధతులు ఉపయోగించినట్టు దానికి 8 రకాల సాధనాలను ఉపయోగించు తీరును తెలిపారు. పానుగంటి 'సాక్షి' అధిక్షేప పాఠకుల సంఖ్యను పెంచితే రావిశాస్త్రి 'వర్గం' అధిక్షేపాన్ని శిఖర స్థాయికి తీసుకువెళ్ళింది. తెలుగు సాహిత్యంలో వచ్చిన అధిక్షేప ధోరణులను ఈ గ్రంథం వివరించింది. విశ్లేషించింది. విలువైన సమాచారాన్ని అందించింది. సమాజంలోని చెడును తొలగించి ముందుకు నడిపించడం కోసం జరిగిన సాహిత్య కృషిలో అధిక్షేపం నిర్వహించిన పాత్ర ముఖ్యమైంది. నాగరిక సమాజానికి సాహిత్యం ఉన్నతిని కల్పిస్తే అధిక్షేపం దాన్ని అత్యున్నత స్థాయికి చేర్చటానికి ఉపయోగపడింది. అందుకే తెలుగు సాహితీ కారులకు ఈ పుస్తకం తప్పక ఉపయోగపడుతుంది. హాస్య వ్యంగ్య తదితర అధిక్షేప ప్రక్రియలలో రచనలు చేసే వారికి ఇది మరింత తోడవుతుంది. **- భవిష్య**

మానవీయ సంబంధాలను ఒడిసిపట్టే కథలు

ఆచంట శారదా దేవి
కథలు
రచయిత్రి : ఆచంట
శారదాదేవి
పేజీలు: 390/-
వెల: రూ. 280/-
ప్రతులకు : విశాలాంధ్ర
పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్,
బండ్లగూడ
జి.ఎస్.ఐ, హైదరాబాద్.

'జీవితం అనే తోటలో పేరిన వివిధ పుష్పాలు ఈ సంపుటిలోని కథానికలు' అంటూ 1960లోనే రాజమన్నారు గారు ఆచంట శారదాదేవి(1922-199) కథలకు అభిప్రాయం రాశారు. అలాగే రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, బుచ్చిబాబు వంటి ప్రసిద్ధులు ముందుమాటలు రాశారు. ఈ పుస్తకానికి అనుబంధంగా వనిత పత్రికలో ఇష్టాగోష్ఠి-ఒక నిశ్శబ్ద సంగీతం అంటూ డా॥ప్రేమావతి, మధ్య తరగతి జీవితాల హృదయానుభూతులు అంటూ 'ఓల్గా' వంటివారి అభిప్రాయాలు ముద్రించి ఈ పుస్తకం విలువ పెంచారు. 1960లో ప్రచురణకై 'పగడాలు' శీర్షిక ద్వారా 17 కథలు "పారిపోయిన చిలుకొ శీర్షికలో 12 కథలు 'మరీచికొ శీర్షికలో 17 కథలు 'వానజల్లు' శీర్షికలో 21 కథలు ప్రచురించారు. మొత్తం 67 కథలున్నాయి. అన్నీ హాయిగా చదివిస్తాయి. ఓల్గా అన్నట్లుగా 'మధ్య తరగతి బ్రాహ్మణ జీవితాలనూ వారి కుటుంబ వాతావరణాన్ని ప్రధానంగా చిత్రించే శారదాదేవి కథలలో మనల్ని ఆకర్షించేది ఆమె నిజాయితీ. ప్రతి కథలోనూ రచయిత్రి వ్యక్తిత్వం కనిపిస్తుంది. సౌందర్యాన్ని బాగా ఇష్టపడే శారదాదేవి కథల్లో చేసే వర్ణనలు సహజ సౌందర్యంతో 'అతి' లేకుండా ఉంటాయి. యాభై, అరవై దశాబ్దాలలో ఎక్కువగా కథలు రాశారు. శారదాదేవి తనకు తెలియని జీవితాన్ని అసలు ముట్టుకోరు.తన అనుభవపరిధిలో ఉన్న మనుషుల్ని, సన్నివేశాల్ని జీవన వాతావరణాన్ని తన కథలకు ఇతివృత్తాలుగా చేసుకున్నారు అంటారు ప్రముఖ సాహితీవేత్త ఎస్వీ.భుజంగరాయ శర్మ.టాగూర్, కేథరీన్, మాక్స్‌ఫీల్డ్, చెకోవ్ రచనల ప్రభావం గల శారదాదేవి "పురాణేతిహాసాల గురించి ఇప్పుడు విమర్శలు చేయడం కూడా అనవసరం అంటారామె. ఆమె కథాకథనంలో కొన్నింటిని చూద్దాం! జానకి రామ్‌గారు మరణించిన రోజు జరిగిన సంఘటనల ఇతివృత్తంగా అనుకొన్నది-ఉన్నది. 'ఫ్యాన్ గాలికి దుప్పటి కదులుతుంటే నిద్రపోతున్నావనుకొన్నాను-సాయంత్రం అంతిమయాత్రకు వెళ్తుంటే, వీధి చివర మలుపు తిరుగుతుంటే, బజారుకు వెళ్తున్నారనుకొన్నారట. మరుసటి రోజు ఉదయం నిద్రలేచి చూస్తే ఇకలేరని తెలిసిందట. గుండెను పిండే కథ ఇది. జీవిత సత్యాన్ని కథీకరించడం కొందరికే చేతనవుతుంది. అలాగే "బొమ్మలాట" కథలో దేవుడనేవాడు వేరే ఎక్కడా లేడు కేవలం నమ్మకంలోనే ఉన్నాడు అంటారు. ప్రేమ-పెళ్ళి (పేజీ 387) కథలో తన సహఉద్యోగి సుశీల చెల్లెలి పెళ్ళికి వెళ్ళడం ..పెళ్ళి కుమారుడ్ని చూడగానే గతం గుర్తుకురావడం, అతను తన పనిమనిషి వనజతో ప్రేమ వ్యవహారం నడిపి, ఆ తర్వాత ఆమెరికా వెళ్ళి స్థిరపడటం, అతనే ఇప్పుడు తన స్నేహితురాలి చెల్లెలు రాధ మెడలో తాళి కట్టడం, ఇక అక్కడ ఉండలేక ఇంటికి వచ్చి తన పని మనిషికి ఈ పెళ్ళి విషయం చెప్పడం, ఆ విషయాన్ని పనిమనిషి తేలిగ్గా తీసుకోవడం అతడికి ఆశ్చర్యం కల్గిస్తుంది. పనిమనిషి వనజ పెళ్ళి చేసుకొని ఇద్దరు పిల్లలతో సుఖంగా కాపురం చేయడం, పిన్ని కూతురు సరోజ పెళ్ళయి పిల్లలున్న వ్యక్తిని తన శ్రీవారుగా పరిచయం చేయడం, ప్రేమ- ఒకరితో ..పెళ్ళి మరొకరితో ఏమిటనే ఆశ్చర్యంతో కథ ముగుస్తుంది. 'మనసుకు కూడా మధ్య తరగతి ఉన్నదనుకొంటాను' అనే రచయిత్రి కథలన్నీ మధ్యతరగతి మగువలు, మనుషుల చుట్టూ తిరుగుతాయి. కథలన్నీ హాయిగా ఆసాంతం చదువుకోగల ఓ మంచి కథా సంపుటి ఈ పుస్తకం.

- తంగిరాల చక్రవర్తి

నక్కలకో గ్రామం

జపాన్‌లోని జావోలో బుల్లి నక్కలకు ఓ గ్రామం ఉంది. స్థానికులతో కలిసిమెలిసి తిరిగే వాటిని చూసేందుకు సందర్శకులు ఎగిరి గంతేస్తారు. ఆ గ్రామంలో అడుగు పెడితే అవే మీకు స్వాగతాన్ని పలికే చాన్సుంది. సుమారు 200 నక్కల గుంపు ఉన్న పార్కు కూడా అక్కడ ఉంది. వాటితో చక్కగా ఆడుకోవచ్చు. పచార్లు కొట్టొచ్చు. మిమ్మల్ని ఆకట్టుకోవడానికి అవి పడే తిప్పల్ని చూసి నవ్వుకోనూవచ్చు. మనుషులతో తేలిగ్గా కలిసిపోయే ఈ గుంపు చాలా ఏళ్ల క్రితం నుంచి అక్కడ గ్రామంలో పెంపుడు జంతువులుగా మారిపోయాయి. లేత నారింజ రంగుతో కలగలసిన ఛాయతో అవి చాలా ముద్దొస్తాయి. మన మోకాళ్ల ఎత్తు వరకు పెరిగే అవి కుక్క పిల్లల్లా తోస్తాయి. తొలుత గ్రామస్తులు మాత్రమే వాటితో సాన్నిహిత్యంగా మెలిగేవారు. వీరి బంధం గురించి తెలిశాక ఈ బుజ్జి ప్రాణులను చూసేందుకు తరలి రావడం మొదలైంది. 1990లో వీటి సంరక్షణ కేంద్రాన్ని అక్కడ తెరిచి సందర్శకులను అనుమతినివ్వడమే కాక వాటితో ఎలా సున్నితంగా మెలగాలో కూడా చెబుతారు.



ఓ చిన్ని దేవత...

'మీకో కథ చెబుతా వింటారా. అనగనగా చిన్నారి దేవత వయొలెట్ ఆడిపాడే అద్భుతలోకం ఒకటుంది. నేస్తాలందరికీ స్వాగతం. రోజంతా ఆటల్లో కేరింతలు. మేలి ముసుగు సంబరాల్లో తుళ్లింతలు. నీరు, ఆకాశం సూర్యోదయంలో చలి కాచుకునేందుకు కలిసి వచ్చే చోటది. దేవకన్యలు విహరించే లోకమది. చిన్నిపాపలు మబ్బుల్లో నాట్యమాడే తీరమది. తరువులు కూడా వారికి తోడయ్యే నేల అది. ఆ అద్భుత లోకమెంతో ప్రత్యేకం. ఆ గుట్టు విప్పకండే.." అంటోంది హోలీ స్ప్రింగ్స్ అనే న్యూజిల్యాండ్ ఫొటోగ్రాఫర్. తన బంగారు తల్లి వయొలెట్‌ని బుల్లి దేవతలా వర్ణిస్తూ ఈ చిత్ర కథను సృజించింది. ఆ ఫెయిరీ టేల్, ఆ వండర్‌ల్యాండ్ వయొలెట్ సమక్షంలో జీవాన్ని పోసుకున్నాయి. ఇంత హృద్యంగా గురుతులు కాచుకున్న ఆ తల్లి తపన వెనుక కన్నీరొలికే కారణం ఉంది. వయొలెట్ పుట్టుకతోనే వికలాంగురాలు. ఎడమ చేయి పూర్తిగా ఏర్పడలేదు. హిర్‌ష్‌ప్రంగ్స్ డిసీజ్ అనే వ్యాధి బారినపడటం మరో విషాదం. పేగుల్లో వచ్చే ఈ వ్యాధి వయొలెట్‌కుప్రాణాంతకమైంది. ఆమెకు రెండున్నరేళ్ల వయసపుడు శస్త్రచికిత్స చేయాల్సిందేనని వైద్యులు తేల్చిచెప్పారు. అయినా ప్రాణాలు నిలుస్తాయన్న నమ్మకం లేదని చెప్పడంతో హోలీ తట్టుకోలేకపోయింది. ఎట్లా అయినా తన చిన్నారి జ్ఞాపకాల్ని ఎప్పటికీ నిలుపుకోవాలని తపించి ఈ చిత్రకథను అల్లింది. చిన్ని దేవతగా కూతురిని ముస్తాబు చేసి మురిసిపోయింది. వయొలెట్ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తూ కలల లోకాన్ని తట్టింది. అందమైన, తెలివైన రౌడీ తన కూతురని గొప్పగా చెప్పుకునే హోలీ ఆ చిత్రాలు చూస్తూ దుఃఖాన్ని అదిమిపడుతోంది. ఇప్పుడు వయొలెట్‌కు నాలుగేళ్లు. మంత్రదండం లాంటి తన ఎడమచేతిని తిప్పి వయొలెట్ ఎంత మాయ చేస్తోందో చూడండి.

తల్లితో వయొలెట్